జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 01, అక్టోబర్ 2024



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 01, అక్టోబర్ 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




## దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు రండి

◆ సీఎం చంద్రబాబును ఆహ్వానించిన మంత్రి, అధికారులు



విజయవాడ, మహానాడు: ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో వచ్చే నెల మూడోతేదీ నుండి జరగనున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, ఆలయ అధికారులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబాబును వేదపండితులు ఆశీర్వదించి అమ్మవారి ప్రసాదాన్ని అందించారు.





# ధర్మారెడ్డి ఎక్కడ?

- లడ్డుపై జడివాన తప్పించుకుంటున్నారా?
- తెరపైకొచ్చిన భూమన, వైవీసుబ్బారెడ్డి
- కోర్టుకెక్కి ఎదురుదాడి మొదలెట్టిన సుబ్బారెడ్డి
- అయినా ఇప్పటిదాకా పత్తాలేని ధర్మారెడ్డి
- ఇంతకూ ధర్మారెడ్డి ఎక్కడున్నారు?
- తెరపైకి రావాలంటున్న వైసీపీ నేతలు
- ఇప్పటికీ టీటీడీలో కొనసాగుతున్న ఆయన వర్గీయులు
- ధర్మారెడ్డి వర్గీయులను బదిలీ చేయని కూటమి సర్కారు
- కొండపై ఇంకా ధర్మారెడ్డి రాజ్యాంగమే
- ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోనే స్టార్ కాటేజీలు
- మీడియా, పారిశ్రామికవేత్తల చేతిలోనే పెంట్‌హౌస్ కాటేజీలు
- ఇప్పటికీ స్వాధీనం చేసుకోని టీటీడీ
- ధర్మారెడ్డి రాజ్యాంగాన్నే అమలుచేస్తున్న టీటీడీ
- భక్తుల ఆగ్రహం

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఏడుకొండల వాడి దయతో 'కొండంత' ఎత్తు ఎదిగిన అధికారి ఆయన. ముఖ్యమంత్రి మాట తప్ప మానవమాత్రుడెవరినీ లెక్కచేయని నైజం ఆ రెడ్డిగారిది. టీటీడీలో ఆయన చెప్పిందే వేదం. చేసిందే చట్టం. బోర్డు సభ్యులు ఉత్సవ విగ్రహాలు మాత్రమే. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎవరైనా ప్రశ్నిస్తే, వారికి సీఎంఓ నుంచి అక్షింతలు తప్పవు.

అప్పట్లో విపక్షాలు 'రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం' నడుస్తోందని ఆరోపించేవారు. అదే తిరుమలకొండపై, 'ధర్మారెడ్డి రాజ్యాంగం' నడిచేదన్న విమర్శలూ వినిపించకపోలేదు. మరి సర్వాధికారాలు చెలాయించిన, సదరు ధర్మారెడ్డి అనే అధికారి ఇప్పుడు ఎక్కడున్నారు? లడ్డు అపచారంపై హిందూ సమాజమంతా ఘొల్లుమంటుంటే, టీటీడీని వెలిగించిన ఆ ధర్మారెడ్డి ఏం చేస్తున్నారు? అప్పుడేం జరిగిందో ఇప్పుడు ఎందుకు పెదవి విప్పడం లేదు? తన వెలుగుకు కారణమయిన 'జగన్నా'ధుడు కష్టాల్లో ఉంటే, ఆయనకు మద్దతుగా ఎందుకు బరిలోకి దిగడం లేదు? భయమా? లేక ఎవరైనా భయపెడుతున్నారా?.. ఇదీ ఇప్పుడు హాట్‌టాపిక్.

స్వామివారికి సరఫరా చేస్తున్న నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందని.. స్వయంగా సీఎం చంద్రబాబు నాయుడు నివేదిక, ఆధారంతో బయటపెట్టిన వైనం ఇంకా చర్చల్లో నానుతోంది. దానిపై హిందూ సమాజం రోడ్డెక్కి, జగన్ దిష్టిబొమ్మలు దగ్ధం చేస్తోంది. ఈ ఘటనతో జగన్ ఉక్కిరిబిక్కిరవుతున్నారు.

తర్వాత తాను క్రైస్తవుడినయినందున డిక్లరేషన్ ఇవ్వను. అసలు డిక్లరేషన్ ఎందుకివ్వాలి? ఇదేం దేశం? ఇదేం సెక్యురిజం అంటూ అటు బీజేపీపైనా విరుచుకుపడ్డారు. ఈ ఎపిసోడ్ మధ్యలో ఆయన, దళితులను తెరపైకి తీసుకువచ్చేందుకు చేసిన ప్రయత్నం పెద్దగా ఫలించలేదు. అదే వేరే విషయం.

కానీ.. నాటి వ్యవహారాలకు కేంద్రబిందువైన టీటీడీ మాజీ ఈఓ ధర్మారెడ్డి, ఇప్పటివరకూ పెదవి విప్పకపోవడం ఆశ్చర్యం. లడ్డు వ్యవహారంపై టీటీడీ మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఇప్పటికే సుప్రీంకోర్టుకు వెళ్లగా, మరో మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తిరుమల వెళ్లి, జ్యోతి వెలిగించి.. తప్పు చేసుంటే తాను నాశమయిపోవాలని ఎదురుదాడి చేశారు. అంటే వైసీపీకి సంబంధించి ఎదురుదాడి బలంగానే జరుగుతున్నట్లు స్పష్టమవుతోంది.

కానీ ఇన్ని వివాదాలకూ మూలవిరాట్టయిన ధర్మారెడ్డి మాత్రం, ఈ ఎపిసోడ్‌లో ఒక్కసారి కూడా తెరపైకి రాకపోవడం వైసీపీ వర్గాలను సైతం విస్మయపరుస్తోంది. తాను ఎలాంటి తప్పు చేయలేదని కనీస ప్రకటన కూడా విడుదల చేయకపోవడమే వింత. సుబ్బారెడ్డి,భూమనతోపాటు ధర్మారెడ్డి కూడా తెరపైకి వస్తే, పార్టీ వాదనకు మరింత బలం చేకూరుతుందన్నది వారి వాదన. కానీ ధర్మారెడ్డి ఇప్పటిదాకా పత్తా లేకపోవడం, కనీసం ప్రకటన కూడా విడుదల చేయకపోవడంతో.. ఆయనపై మరిన్ని అనుమానాలకు సహజంగానే అవకాశం ఏర్పడింది.

అయితే.. లడ్డు వ్యవహారంపై టీవీ డిబేట్లలో పాల్గొని, నాటి పాలనపై విరుచుకుపడుతున్న వారికి ఆయన ఫోన్లు, మెసేజ్‌లు పంపించి.. తన తరఫున మాట్లాడమని, తనకు సాయం చేయమని అభ్యర్థించినట్లు సమాచారం. టీటీడీని కంటిచూపుతో శాసించి, ఎవరినీ లెక్కచేయని ధర్మారెడ్డి.. ఇప్పుడు బేలగా మారి డి బేట్లలో పాల్గొనే ప్రముఖులను సాయం కోరడమే ఆశ్చర్యం.

మిగతా.. 2లో



## వరద బాధితులకు పరిహారం పంపిణీపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష

బాధితుల అకౌంట్లకు రూ.588 కోట్లు జమ చేసినట్లు సీఎంకు వివరించిన అధికారులు

సాకేంతిక సమస్యలు పరిష్కరించి మిగిలిన 3 శాతం మంది బాధితులకూ పరిహారం ఇవ్వాలన్న సీఎం

అమరావతి,మహానాడు: రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలకు నష్టపోయిన ప్రజలకు అందిన పరిహారంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష చేశారు. ఇప్పటి వరకు అందిన సాయం, లబ్ధిదారుల సమస్యలు, ఫిర్యాదులపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అందించాల్సిన రూ.602 కోట్ల పరిహారం పంపిణీకిగాను

మిగతా.. 2లో

- లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి వాడారన్న దానికి ఆధారాలు ఏంటి?
- కల్తీ నెయ్యి లడ్డూలో వాడారో లేదో పూర్తిగా తెలియకుండా ముఖ్యమంత్రి ఎలా ప్రకటన చేస్తారు?
- రెండో అభిప్రాయం తీసుకోకుండానే ముఖ్యమంత్రి మీడియాతో ఎలా మాట్లాడారు?
- కల్తీ నెయ్యిని వినియోగించినట్లు ఎలా తెలిసింది?
- సిట్ సరిగ్గా విచారణ జరపగలదా?
- ఘజియాబాద్, మైసూర్‌లలో ఉన్న ల్యాబ్‌లలో నెయ్యి శాంపిల్స్‌ను ఎందుకు పరీక్ష చేయించలేదు?
- కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపితే బాగుంటుంది
- శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వివాదంపై సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు



## దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచాలి

ఢిల్లీ,మహానాడు: శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం వివాదంపై సుప్రీంకోర్టు వివాదంపై సుప్రీంకోర్టు స్పందించింది. దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని హితవుపలికింది. లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించారనడానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా ? అని ప్రభుత్వం తరపున న్యాయవాది ముకుల్ రోహత్గీని జస్టిస్ బి ఆర్ గవాయ్, జస్టిస్ కేవీ వి బాలకృష్ణన్ ధర్మాసనం ప్రశ్నించింది.

మిగతా.. 2లో



## రేవంత్.. గజినీ అయ్యావా? గతం మరిచిపోయావా?

- రైతు దీక్షలో ఏలేటి మహేశ్వర్ రెడ్డి
- చనిపోయిన రైతుల కుటుంబాల ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించిన బీజేపీ నేతలు


హైదరాబాద్,మహానాడు: వరంగల్ డిక్లరేషన్‌లో రాహుల్ సమక్షంలో కేవలం అధికారంలో వచ్చేందుకు రైతులను ఆదుకుంటామని రేవంత్ హామీ ఇచ్చారు. దాదాపు 81 వేల కోట్లు ఖర్చు చేసి ప్రతి ఏటా రైతులను ఆదుకుంటామనిచెప్పిన మాట మరిచి పోయారా? మరిచిపోయినట్లు నటిస్తున్నారా?

రేవంత్ గజినీ అయ్యావా? గతం మరిచిపోయావా? 70 లక్షల మంది రైతులకు రుణమాఫీ

మిగతా.. 2లో

## ప్రమాణాల మెరుగుదల, టీచర్స్ కెపాసిటీ బిల్డింగ్‌పై దృష్టి పెట్టండి

- ◆ స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీల ఫీడ్ బ్యాక్‌కు ప్రత్యేక యాప్ అవసరం
- ◆ పాఠశాల విద్య ఉన్నతాధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్ష



అమరావతి, మహానాడు: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాల మెరుగుదలకు ప్రధానోపాధ్యాయులు, సెకండరీ గ్రేడ్ టీచర్లకు సాల్ట్ ప్రాజెక్టు ద్వారా సమగ్ర శిక్షణ ఇచ్చి, కెపాసిటీ బిల్డింగ్ చేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్య, సమగ్ర శిక్ష ఉన్నతాధికారులతో ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్ సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అక్టోబర్ నెలాఖరులోగా స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీలకు శిక్షణ పూర్తిచేయాలని సూచించారు. పాఠశాలల్లో సౌకర్యాలు,

మిగతా.. 4లో



07 హిందూ దేవాలయాలపై కోర్టుల జోక్యం తగదు



07 భారతీయ తత్వచింతనతోనే ప్రపంచ సమస్యలు పరిష్కారం



03 తెలంగాణలో ఉద్యోగ మేళా



08 37వ రోజు మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్"కు విన్నపాల వెల్లువ



## ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై కుటుంబ ఫొటో దిగడం ఆప్షన్ మాత్రమే

- 3 నుంచి 7వ తేదీ వరకు పైలెట్ ప్రాజెక్ట్‌గా క్షేత్ర స్థాయి పరిశీలన
- రాష్ట్రవ్యాప్తంగా 238 ప్రాంతాల్లో అయిదు రోజుల పాటు సాగనున్న ప్రక్రియ
- పట్టణ/నగర ప్రాంతాల్లో జనాభా ఆధారంగా ఎక్కువ టీమ్‌లు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు: తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి సంబంధించి 119 నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయిలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టనున్న పరిశీలన సమర్థంగా చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

ప్రతి నియోజకవర్గం పరిధిలో ఒక పట్టణ, ఒక గ్రామీణ ప్రాంతాన్ని, పూర్తిగా పట్టణ/నగర ప్రాంతమైతే రెండు వార్డులు/ డివిజన్లు, పూర్తిగా గ్రామీణ నియోజకవర్గమైతే రెండు గ్రామాల్లో మొత్తంగా 238 ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. వార్డులు/ డివిజన్లలో జనాభా ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున పరిశీలన బృందాల సంఖ్యను పెంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా

మిగతా.. 2లో

## మూసీ ప్రాజెక్ట్ పేరుతో దేశంలోనే అతి పెద్ద కుంభకోణం

- నీ అయ్య జాగీరా.. రూ. లక్షా 50 వేల కోట్లు నీ విలాసాలకు ఖర్చు చేయటానికి?
- దేశంలో వచ్చే ఎన్నికల కోసం ఈ ప్రాజెక్ట్ ను కాంగ్రెస్ రిజర్వ్ బ్యాంక్ లా వాడుకోవాలని చూస్తోంది.
- నమామీ గంగే ప్రాజెక్టే రూ. 40 వేలు కోట్లు అయితే మూసీ ప్రాజెక్ట్ కోసం లక్షా 50 వేల కోట్లా?
- ఇందులో మతలబు ఏంటీ? ఇది కుంభకోణం కాక మరేమిటీ?
- ప్రజలకు ఇచ్చిన హామీలను కాదని మీ విలాసాలకు లక్షా 50 వేల కోట్లా?
- ప్రజల సొమ్ము మీ అయ్యా జాగీరా?
- బాధితుల అక్రందనలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు వినబడటం లేదా?
- ప్రజలు మీలాగ అయాచితంగా లక్కీడ్రాలో వచ్చినట్లు ఎదగలేరు
- సావాస దోషంతో శ్రీధర్ బాబు కూడా ముఖ్యమంత్రి మాదిరిగా చెడిపోయిండు
- తెలంగాణ భవన్‌లో కేటీఆర్

హైదరాబాద్,మహానాడు: మూసీ బాధితుల పాలిట కాలయముడిగా రేవంత్ రెడ్డి మాటలు మారారు. ఇందిరమ్మ పాలన, ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఇందిరమ్మ చెప్పిందా? ఈ సోనియమ్మ చెప్పిందా? పేదల ఇల్లు కూల్చమని?

రాష్ట్రంలోని పేదలందరి తరఫున రాష్ట్ర హైకోర్టుకి ధన్యవాదాలు తెలుపుతున్న. రాష్ట్రంలో నడుస్తున్న బుల్డోజర్ అరాచకాలను పరిగణలోకి తీసుకొని చట్టపకారం వెళ్లామని సూచించిన హైకోర్టుకి హృదయపూర్వక ధన్యవాదాలు.

ఇచ్చిన హామీలను పక్కనపెట్టి ప్రజలకు అక్కరకు రాని అంశం పైన లక్షన్నరకోట్లు ఖర్చు పెట్టడం ఎవరికోసం? ఎవరి కోసం ఈ ప్రాజెక్ట్. మీ ప్రాధాన్యతలు ఏంటో చెప్పండి.

మిగతా.. 4లో



జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 01, అక్టోబర్ 2024 ||

## దసరా ఉత్సవాలకు
# మంత్రి లోకేష్‌కు ఆహ్వానం

అమరావతి, మహానాడు: దేవీ నవరాత్రి ఉత్సవాలకు మంత్రి నారా లోకేష్‌ను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్వయంగా ఆహ్వానించారు. అమరావతి సచివాలయంలో సోమవారం రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీరామ్ సత్యనారాయణ, శ్రీశైలం, విజయవాడ దేవస్థాన ఇఓలు.. వేద పండితులతో కలిసి దసరా ఉత్సవాలకు గౌరవప్రదంగా ఆహ్వానించారు. వేద ఆశీర్వచనాలతో లోకేష్ ను వేద పండితులు ఆశీర్వదించగా, ఘనంగా సత్కరించి శరన్నవరాత్రి ఉత్సవాలకు విచ్చేయాలని ఆహ్వాన పత్రికలు అందజేశారు.



## రేవంత్.. గజినీ అయ్యావా?
# గతం మరిచిపోయావా?

మొదటి పేజీ తరువాయి..

చేస్తామని హామీ ఇచ్చారు. 40 వేల కోట్లు అవసరం అవుతాయని చెప్పారు. కేబినెట్‌లో 31 వేల కోట్లు అని నిర్ణయం తీసుకున్నారు.. బడ్జెట్‌లో 26 వేల కోట్లు ఇచ్చి 17 వేల కోట్లు రిలీజ్ చేశారు. రాష్ట్రంలో రెండో వంతు రైతులను మోసం చేశారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చాక 1000 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. జూలై 30 వరకు 870 మంది ఆత్మహత్య చేసుకున్నారు. సెప్టెంబర్ 30 వరకు లెక్క మొత్తం 1000 కి చేరింది. రైతులు ఓట్లేస్తే కాంగ్రెస్ గద్దెను ఎక్కింది. కేవలం రైతులు ఉన్నచోటనే కాంగ్రెస్ గెలిచింది. వాళ్ళను గెలిపించిన వారికి కూడా కాంగ్రెస్ మోసం చేసింది. రైతులకు అండగా మేముంటాం.. కాంగ్రెస్ మెడలు వంచుతాం.

## ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై కుటుంబ
# ఫొటో దిగడం ఆప్షన్ మాత్రమే

మొదటి పేజీ తరువాయి..

ఫ్యామిలీ డిజిట్ కార్డుల పైలెట్ ప్రాజెక్టు, సేకరించే వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 119 నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టనున్న గ్రామాలు, వార్డులు/ డివిజన్ల ఎంపిక పూర్తయిందని అధికారులు సీఎంకు వివరించారు. పైలెట్ ప్రాజెక్టును ఎన్ని రోజుల పాటు చేపడతారని సీఎం ప్రశ్నించారు. అక్టోబరు మూడో తేదీ నుంచి ఏడో తేదీ వరకు అయిదు రోజుల పాటు చేపడతామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు అంతా సమ్మతిస్తే కుటుంబం ఫొటో తీయాలని, అదో అప్షనల్ గా ఉండాలని, కుటుంబం సమ్మతి లేకుంటే ఆ ఫొటో తీసుకోవాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

క్షేత్ర స్థాయి పరిశీలనకు సంబంధించి ఉమ్మడి జిల్లాలకు ఉన్న నోడల్ అధికారులు కలెక్టర్లకు మార్గనిర్దేశం చేయాలని.. అప్పుడే పకడ్బందీగా కార్యక్రమం కొనసాగుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

ప్రభుత్వం వద్దనున్న రేషన్ కార్డు, పింఛను–స్వయం సహాయక సంఘాలు, రైతు భరోసా, రుణమాఫీ, బీమా, ఆరోగ్య శ్రీ, కంటి వెలుగు తదితర డేటాల ఆధారంగా ఇప్పటికే కుటుంబాల గుర్తింపునకు సంబంధించిన ప్రక్రియ పూర్తయిందని, పైలెట్ ప్రాజెక్టులో దానిని నిర్ధారించుకోవడంతో పాటు కొత్త సభ్యులను జత చేయడం, మృతి చెందిన వారిని తొలగించడం చేస్తామని అధికారులు వివరించారు.

కుటుంబ సభ్యుల వివరాల నమోదు, మార్పులుచేర్పుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఎటువంటి పొరపాట్లకు తావివ్వవద్దని హెచ్చరించారు. పైలెట్ ప్రాజెక్టుతో బయటకు వచ్చిన సానుకూలతలు, ఎదురైన ఇబ్బందులతో నివేదిక తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఆ నివేదికపై చర్చించి లోపాలను పరిహరించిన అనంతర పూర్తి స్థాయి క్షేత్ర స్థాయి పరిశీలన చేపడదామని ముఖ్యమంత్రి తెలిపారు.

సమీక్షలో రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శులు సంగీత సత్యనారాయణ, మాణిక్ రాజ్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు పరిహారం పంపిణీపై
# సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష

మొదటి పేజీ తరువాయి..

రూ.588.59 కోట్లు లబ్ధిదారుల అకౌంట్లలో జమ చేసినట్లు అధికారులు వివరించారు. ఇందులో రైతులకు పంట నష్టపరిహారం కింద జరిపే చెల్లింపులు రూ.301 కోట్లు కాగా...మిగిలిన మొత్తం ఇళ్లు, షాపులు మునిగి ఆస్తులు నష్టపోయిన వారికి పరిహారంగా అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం బాధితుల అకౌంట్లకు నగదు డీబీటీ పద్ధతిలో అందించగా.....అందులో 97 శాతం మంది లబ్ధిదారుల అకౌంట్లకు పరిహారం జమ అయ్యిందని అధికారులు వివరించారు. అయితే 22,185 మంది లబ్ధిదారులకు సంబంధించి బ్యాంక్ అకౌంట్ల లోపాలు, సాంకేతిక సమస్యల కారణంగా నగదు జమ అవ్వలేదని అధికారులు వివరించారు. బ్యాంక్ అంకౌట్ తో ఆధార్ లింక్ అవ్వకపోవడం, ఆధార్ అకౌంట్ మ్యాచ్ అవ్వకపోవడం, అకౌంట్ యాక్టివ్ గా లేకపోవడం, అకౌంట్ క్లోజ్ అవ్వడం, అకౌంట్ తప్పుగా నమోదు అవ్వడం, ఇతర వివరాలు సరిగా లేకపోవడంతో పరిహారం సొమ్ము లబ్ధిదారుల అకౌంట్లలో జమకాలేదని అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలో లబ్ధిదారులు బ్యాంక్ కు వెళ్లి కెవైసీ పూర్తి చేసుకోవాలని కోరామని...రెండు మూడు రోజుల్లో ఆ ప్రక్రియ పూర్తి అవుతుందని అధికారులు తెలిపారు. బ్యాంకు అకౌంట్లకు మరో సారి డబ్బులు బదిలీ చేశామని..ఈ రోజు సాకేంతిక సమస్య పరిష్కరించుకున్న వారి అకౌంట్లలో డబ్బులు జమ అయ్యాయని వివరించారు. సాంకేతిక సమస్యలు పరిష్కరించి ప్రతి ఒక్కరికీ పరిహారం అందజేయాలని...ఏ ఒక్కరూ అసంతృప్తితో ఉండడానికి వీల్లేదని అధికారులకు సిఎం సూచించారు. అర్హులెవరికీ సాయం అందకుండా ఉండేందుకు అవకాశం ఉండకూడదు అని సిఎం స్పష్టం చేశారు. ఇప్పటికీ కొంతమంది పరిహారం కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని...వాటిని పరిశీలించి అర్హత ఉంటే ప్రభుత్వ నుండి సాయం అందజేస్తున్నామని అధికారులు తెలిపారు. అర్హులుగా ఎంపికై ఎవరికైతే డబ్బులు వారి అకౌంట్లలో పడలేదో.....వారు సచివాలయ సిబ్బంది ద్వారా సమస్య పరిష్కరించుకోవాలని ప్రజలను కోరుతున్నామని అధికారులు తెలిపారు. వచ్చే శుక్రవారం నాటికి అన్ని సాంకేతిక సమస్యలు పరిష్కరించి పూర్తి స్థాయిలో పరిహారం పంపిణీ పూర్తి చెయ్యాలని సిఎం అధికారులను ఆదేశించారు. వాహనాలకు బీమా చెల్లింపు, రుణాల రీషెడ్యూల్, అర్బన్ కంపెనీ ద్వారా ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ వంటి అంశాలపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సమీక్షలో మంత్రులు నారాయణ, అనగాని సత్యప్రసాద్, పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు సూచన
# ప్రభుత్వాలకు చెంపపెట్టు!

◆ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి

విజయవాడ, మహానాడు:

తిరుమల లడ్డూ కల్తీపై చేసిన సుప్రీంకోర్టు సూచన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెంపపెట్టు లాంటిది... కేంద్రం దర్యాప్తు చేయాలని, సీబీఐ తో విచారణ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ ముందునుంచే వాదిస్తోందని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆమె మీడియాతో... సుప్రీం ఇచ్చిన సూచన కాంగ్రెస్ పార్టీ డిమాండ్‌కి బలం చేకూరినట్లయ్యింది. సిట్ దర్యాప్తు రబ్బర్ స్టాంప్ తప్పా.. విచారణకు ఉపయోగం లేదు. సీబీఐకి అప్పగిస్తేనే లడ్డూ కల్తీపై లోతైన దర్యాప్తు జరుగుతుంది. ఆందోళనలో ఉన్న కోట్లాది మంది భక్తులకు నిజానిజాలు వెల్లడవుతాయి. కల్తీ ఎలా జరిగింది? ఎక్కడ జరిగింది? పాల్పడ్డ దొంగలు ఎవరు? తక్కువ ధరకు కాంట్రాక్టు ఇవ్వడం వెనుక కారణం ఏంటి? ఎన్‌డీడీబీ రిపోర్ట్ ను ఎందుకు ఇంతకాలం దాచిపెట్టారు? మత రాజకీయాలకు ఆజ్యం పోసింది ఎవరు? ఇలాంటి ఎన్నో సందేహాలకు సమాధానం దొరకాల్సిన అవసరం ఉంది. నిందితులకు కఠిన శిక్ష పడాల్సిన అవసరం ఉంది. కూటమి సర్కారును మళ్ళీ డిమాండ్ చేస్తున్నాం. దెబ్బతిన్న హిందువుల మనోభావాలు మీకు ముఖ్యం అనుకుంటే.. మత రాజకీయాలు మీ అజెండా కాకపోతే .. లడ్డూ కల్తీపై సుప్రీంకోర్టు సూచనలు పరిగణనలోకి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది.





# వరద బాధితులకు విరాళాలు

◆ మంత్రి లోకేష్‌కు అందజేసిన దాతలు

ఉండవల్లి, మహానాడు: వరద బాధితులను ఆదుకునేందుకు ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను కలిసి పలువురు ప్రముఖులు విరాళాలు అందజేశారు. కేరళకు చెందిన పెన్వర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఫిలిప్స్ థామస్ రూ.50 లక్షలు, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన శశి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు బి.వేణుగోపాల కృష్ణ రూ.25 లక్షలు, గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ నేతృత్వంలో వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, నాయకులు కలిపి రూ.3,36,000 విరాళాన్ని అందించారు.

దాతలకు మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచాలి

మొదటి పేజీ తరువాయి..

కల్తీ నెయ్యి లడ్డూలో వాడారో లేదో పూర్తిగా తెలియకుండా ముఖ్యమంత్రి ఎలా ప్రకటన చేస్తారని నిలదీసింది. ఈ అంశంపై విచారణకు సిట్ నియమించిన అనంతరం కల్తీ నెయ్యిపై మీడియా ముందు ప్రకటన చేయడంపై, ధర్మాసనం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో కొత్తగా నియమించిన సిట్ సరిగ్గా విచారణ జరపగలదా? అన్న సందేహాలు ఉన్నాయని ప్రశ్నించింది.

స్వామి వారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యిని వినియోగించినట్లు ఎలా తెలిసిందంటూ సందేహం వ్యక్తం చేసింది. అలాగే స్వామి వారి ప్రసాదం లడ్డూని పరీక్షల కోసం ల్యాబ్‌కి ఎప్పుడు పంపారని ముకుల్ రోహత్గిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపితే బావుంటుందని ధర్మాసనం అభిప్రాయపడింది.

ఇది కోట్ల మంది భక్తుల మనోభావాలతో ముడిపడిన వ్యవహారం అని, రెండో అభిప్రాయం తీసుకోకుండానే ముఖ్యమంత్రి మీడియాతో ఎలా మాట్లాడారని ఆక్షేపించింది. కనీసం దేవుడ్ని అయినా రాజకీయాలకు దూరంగా ఉంచాలని సుప్రీం ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి వాడారన్న దానికి ఆధారాలు ఏంటి? అని సూటిగా ప్రశ్నించింది.

ఎన్ని నెయ్యి ట్యాంకర్లు వినియోగించారన్న వివరాలను టీటీడీ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. జూన్ నుంచి జులై వరకు ఎన్ని నెయ్యి ట్యాంకర్లు వాడారో వివరించారు. లడ్డూ నాణ్యతపై ఫిర్యాదులు రావడంతో అధికారులు తనిఖీ చేసి, నెయ్యి సరఫరా చేస్తున్న ఏఆర్ ఫుడ్స్‌కు చెందిన ట్యాంకర్లను పరీక్షకు పంపారని వెల్లడించారు. ఆ రిపోర్టు ఆధారంగానే, లడ్డూలో కల్తీ నెయ్యి వాడినట్టు నిర్ధారణకు వచ్చారని తెలిపారు.

దీనిపై సుప్రీం ధర్మాసనం స్పందిస్తూ, కేవలం ఒక్క ల్యాబ్ లోనే కాకుండా ఘజియాబాద్, మైసూర్ లలో ఉన్న ల్యాబ్ లలో నెయ్యి శాంపిల్స్ ను ఎందుకు పరీక్ష చేయించలేదు? దర్యాప్తు పూర్తి కాకుండానే కల్తీ జరిగిందని ఎలా చెబుతారు? అని ప్రశ్నించింది. తదుపరి విచారణను అక్టోబరు 3కి వాయిదా వేసింది.

# ధర్మారెడ్డి ఎక్కడ?

మొదటి పేజీ తరువాయి..

అసలు ధర్మారెడ్డి ఇప్పుడు దేశంలోనే ఉన్నారా? అంటే తన గ్రామమమైన నంద్యాలలోనే ఉన్నారా? లేక అమెరికాలోని కుమార్తె దగ్గరకు వెళ్లారా? అదీకాకపోతే కూటమి సర్కారు తనపై చర్యల కొరడా ఝళిపించకుండా ఉండేందుకు, ఢిల్లీలో తన పలుకుబడి వినియోగించే పనిలో ఉన్నారా? అన్న చర్చ జరుగుతోంది. ప్రత్యేక దర్శనాలు- లడ్డు ప్రసాదంతో ఆయన న్యాయ, అధికార వ్యవస్థల్లో విపరీతమైన పలుకుబడి సంపాదించారన్న ప్రచారం తెలిసిందే.

లడ్డులో అపచార అంశం తెరపైకి వచ్చినప్పటినుంచి, ధర్మారెడ్డి తెరపైకి రాకపోయినప్పటికీ.. టీటీడీలో ఏం జరుగుతోందన్న దానిపై, ఎప్పటికప్పుడు సమాచారం అందుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆయన హయాంలో పనిచేసిన అధికారులు, ఏరికోరి తెచ్చుకున్న అధికారులు ఇంకా టీటీడీలోనే పనిచేస్తుండటం ధర్మారెడ్డికి వరంగా మారింది. నిజానికి అధికారం మారిన వెంటనే, టీటీడీలో నాటి అధికారులందరినీ సమూలంగా మారుస్తారన్న ప్రచారం జరిగింది. కానీ ఇప్పటివరకూ అలాంటిదేమీ లేకపోవడం, సుబ్బారెడ్డి–భూమన–ధర్మారెడ్డికి వరంగా మారింది. ప్రధానంగా ఉద్యోగ సంఘ నేతలు కొందరు, వారితో టచ్‌లో ఉన్నట్లు కొండపై ప్రచారం జరుగుతోంది. ధర్మారెడ్డి పదవీ విరమణ చేసినందున, ఇప్పుడు ఆయను స్వేచ్ఛాజీవి. కాబట్టి ఎవరికీ భయపడాల్సిన పనిలేదు. అలాంటప్పుడు, తన హయాంలో ఏం జరిగిందో తెరపైకి వచ్చి చెప్పేందుకు, ఎందుకు జంకుతున్నారన్నది ప్రశ్న. దానితో ఆయనను ఎవరైనా భయపెడుతున్నారా? అన్న సందేహాలు సహజంగానే తెరపైకి వస్తున్నాయి.

అయితే ధర్మారెడ్డికి భయపెట్టడమేగానీ, భయపడటం తెలియదని టీటీడీ వర్గాలు చెబుతున్నాయి. ఆయన ఈఓగా ఉన్నప్పుడు.. టీటీడీపై వ్యతిరేకంగా వార్తలు రాసిన విలేకరుల వాహనాల్లో, గంజాయి పెట్టించి మరీ అరెస్టు చేయించేవారన్న ప్రచారం ఉండేది. అలా ఓ విలేకరి అవమానంతో ఆత్మహత్య చేసుకున్న వైనాన్ని గుర్తు చేస్తున్నారు. తనకు వ్యతిరేకంగా వార్తలు రాసే మీడియాను, రెడ్డిగారు కొండపైకి సైతం రానిచ్చేవారు కాదట. చాలామంది స్థానిక విలేకరులకు కొండపైన షాపులు, ఇతర వ్యాపారాలు ఉన్నందున.. వాటిని తొలగిస్తామని భయపెట్టేవారన్న ఆరోపణలుండేవి.

అదేవిధంగా.. కొండపై కాటేజీల నిర్మాణాలకు సంబంధించి ప్రవేశపెట్టిన 'ధర్మారెడ్డి రాజ్యాంగాన్ని', కూటమి ప్రభుత్వం రద్దు చేస్తుందని చాలామంది భావించారు. అంటే మీడియా అధిపతులు, పారిశ్రామికవేత్తలు తిరుమలపై నిర్మించిన కాటేజీల పై స్టార్ హొటల్ స్థాయి పెంట్‌హౌసులను టీటీడీ స్వాధీనం చేసుకుంటుందని భక్తులు ఆశించారు.

గతంలో ఎవరైనా భక్తులు కొండపై కాటేజీలు నిర్మిస్తే, వారికి ఏడాదికి ఇన్నిరోజులు దర్శనం–వసతి సౌకర్యం కల్పించే నిబంధన ఉండేది. ఆ కాటేజీల నిర్వహణ టీటీడీనే చూసుకునేది. కానీ ధర్మారెడ్డి ఈఓగా వచ్చిన తర్వాత దానిని మార్చేశారు.

కోట్లాదిరూపాయలతో స్టార్ హొటల్‌ను తలదన్నేలా నిర్మించిన ఆ కాటేజీల పెంట్ హౌస్‌లపై.. టీటీడీ అజమాయిషీ ఉండకుండా, దాతల ఇష్టానికే వదిలిపెట్టడం విమర్శల పాలయింది. ఆ పైన ఉన్న ఫ్లోర్ల నిర్వహణ అంతా దాతలకే విడిచిపెట్టింది. ఫైవ్ స్టార్ హొటళ్లను తలదన్నేలా నిర్మించిన వాటిని వీవీఐపీల సొంతానికి ఇవ్వడం ద్వారా, సదరు దాతలు.. తమ వ్యాపార సంబంధాలు మెరుగుపరచుకునేందుకు, ఆ కాటేజీలు పనికివస్తున్నాయి.

అంటే ఆ ఫైవ్‌స్టార్ కాటేజీలు ఎవరికి ఇవ్వాలన్న దానిపై, టీటీడీ పెత్తనం ఉండదన్నమాట. వాటి నిర్వహణ, దానిని ఎవరికి ఇవ్వాలన్న దానిపై టీటీడీ జోక్యం ఉండదు. దాతలు ఏడాది పొడవునా తమకు నచ్చిన వారికి ఇచ్చుకోవచ్చు. అసలు తిరుమల కొండపై ప్రైవేటు వ్యక్తుల పెత్తనం– ఆస్తులు ఉండకూడదు. అంతా శ్రీవారికే చెంది తీరాలి.

కానీ స్టార్ కాటేజీలు మాత్రం.. పారిశ్రామికవేత్తల పెత్తనానికే వదిలివేయడంపై, భక్తుల్లో ఆగ్ర హం వ్యక్తమవుతోంది. ధర్మారెడ్డి వెళ్లిపోయి, కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ.. ఇంకా ఆ స్టార్ హొటల్ కాటేజీ పెంట్‌హౌసుల నిర్వహణను, టీటీడీ స్వాధీనం చేసుకోకపోవడంపై భక్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అంటే ధర్మారెడ్డి రాజ్యాంగాన్నే ఇంకా అమలుచేస్తున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నుండి కాళికా అమ్మవారి దేవస్థానం వరకు
# సనాతన ధర్మ పరిరక్షణ పాదయాత్ర

నరసరావుపేట,మహానాడు:

తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం తయారీలో అపచారానికి నిరసనగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద



బాబు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. నరసరావుపేట పట్టణంలోని మల్లమ్మ సెంటర్ నుండి ఇస్సపాలెం కాళికా అమ్మవారి దేవస్థానం వరకు జరిగింది. హిందూ బంధువులు, వెంకటేశ్వర స్వామి భక్తుల జగన్ వ్యతిరేక నినాదాలతో వీధులన్నీ మారుమోగిపోయాయి. అపచారానికి నిరసనగా అపచారాన్ని ప్రోత్సహించిన జగన్ రెడ్డికి వ్యతిరేకంగా నరసరావుపేట వీధుల్లో హిందువులు కదం తొక్కారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ..... జగన్ ముఖ్యమంత్రిగా పరిపాలన చేసిన కాలంలో తిరుమల ప్రతిష్ఠ దిగజారిపోయిందని హిందూ దేవాలయాలపై దాడులు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి వెంకట నరసయ్య, కడియాల వెంకటేశ్వరావు, నాగసారపు సుబ్బారాయగుప్తా, రంగిశెట్టి రామకృష్ణ, పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, పట్టణ ప్రముఖ వైద్యులు, కూటమి నేతలు, కార్యకర్తలు, మహిళలు,పాల్గొన్నారు.

## పొన్నెకల్లు అర్చకుడుపై దాడి చేసిన
# నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలి

అమరావతి, మహానాడు: తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయంలో పనిచేస్తున్న వంశపారంపర్య అర్చకుడు బాపేశ్వర శర్మను స్థానికంగా ఉండే కొండవీటి వెంకయ్య పై భౌతిక దాడి చేసిన సందర్భంలో అర్చక బ్రాహ్మణ సంఘాల సూచనలతో స్థానిక తాడికొండ పోలీస్ స్టేషన్లో నిన్న కేసు నమోదు చేశారు. అయినప్పటికీ నిందితుడిని ఇంతవరకు అరెస్ట్ చేయలేదు. అయితే సోమవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛత సేవా సంఘం ప్రధాన కార్యదర్శి జంధ్యాల రామలింగేశ్వర శాస్త్రి, బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో దాడికి గురైన అర్చకున్ని పరామర్శించి, దాడి జరిగిన దేవాలయం ముందు దాడి చేసిన నిందితుడిని తక్షణమే అరెస్ట్ చేయాలని ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా అర్చక బ్రాహ్మణ సంఘ నేతలు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో దేవాలయ అర్చకులపై దాడులు 40 సంఘటనలు జరిగాయని అప్పుడు కూడా అర్చక, బ్రాహ్మణ సంఘాలు వీటిపైన పోరాటాలు చేశారని, దేవాలయాల్లో అర్చకులకు రక్షణ లేకుండా పోయిందని, అర్చక వ్యవస్థ లేకపోతే దేవాలయాలు మనుగడ సాధించడం కష్టమని, దీనిపైన గ్రామాల్లో స్థానిక పెద్దలే నిర్ణయాలు తీసుకోవాలని, ఈ రకంగా భౌతిక దాడులు నిర్వహిస్తే భవిష్యత్తులో అర్చక వ్యవస్థ కనుమరుగు కాక తప్పదని హెచ్చరించారు. సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత గ్రామస్తులలో ప్రతి ఒక్కరికి ఉందని తెలియజేశారు. స్థానిక తాడికొండ ఎస్ హెచ్ఓకు తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేయని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా దీనిపైన ఉద్యమం చేపడతామని నాయకుల హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అర్చక, బ్రాహ్మణ సంఘం నాయకులు యనమదల ఆంజనేయులు, జిల్లా ఆదిశైవ సంఘ అధ్యక్షుడు కొలకలూరు శ్రీనివాస్ శర్మ, ఐలూరి శ్రీనివాస్ శర్మ, ప్రత్తిపాటి మాధవ శర్మ, తాడికొండ పవన్ శర్మ, పోగుల మురళీకృష్ణ, కొడవటి గంటి నాగ పార్వతీశ్వర శర్మ, కొల్లిపర నాగ కోటేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# దాతలకు ప్రజల తరుపున ధన్యదాలు

- ఎమ్మెల్యే రాము

నందివాడ, మహానాడు:

చరిత్ర చూడని వరదల సమయంలో ప్రభుత్వం అందించిన సహాయ కార్యక్రమాలకు.... దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు చేసిన సేవలకు బాధిత ప్రజల తరపున ధన్యవాదాలు




తెలుపుతున్నానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. నందివాడ మండలం చేదుర్తిపాడులో వరద ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన ప్రజలకు యాహూ కంపెనీ ఉద్యోగులు అందించిన నిత్యవసరాలను ఉద్యోగులతో కలిసి ఎమ్మెల్యే రాము సోమవారం మధ్యాహ్నం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వరద కష్ట కాలంలో ఎమ్మెల్యే, కూటమి నేతలు అందించిన సహకారానికి బాధిత గ్రామాల ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తూ ఎమ్మెల్యే రామును ఆత్మీయంగా కౌగిలించుకున్నారు. ప్రజలకు నిత్యవసరాలను పంపిణీ చేసిన అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ.. చరిత్ర చూడని వరదలతో నందివాడ మండలంలో బూడమేరు పరివాహక గ్రామాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వరద కష్ట కాలంలో బాధితులకు సహాయంగా సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేసిన కృషిలో అధికారులు, కూటమి నాయకులు, ఎంతో చైతన్యంతో భాగస్వామ్యులు అయ్యారని వారందరికీ బాధ్యత ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే రాము అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, యాహు కంపెనీ ఎంప్లాయిస్ దేవరపల్లి వినయ్, ప్రభుకాంత్ బెజ్జం, రామకృష్ణారెడ్డి చల్ల, యాహు కంపెనీ వాలంటీర్స్ బాధిత గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

3

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 01, అక్టోబర్ 2024 ||

ఓ ఎన్ జి సి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ హి సేవా 2024 కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన పి గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ పి గన్నవరం నియోజకవర్గం టీడీపీ కన్వీనర్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ నామన రాంబాబు నగరం సర్పంచ్ జాలెం రమణ కుమారి మరియు కూటమి నాయకులు.



## తెలంగాణ ప్రధాన ఆలయాల్లో విజయ డెయిరీ నెయ్యితో లడ్డూ ప్రసాదాలు

హైదరాబాద్,మహానాడు: తెలంగాణ రాష్ట్రంలోని అధిక శాతం ఆలయాల్లో లడ్డూలు ఇతర ప్రసాదాల తయారీకి వినియోగించే నెయ్యిని ఇప్పటినుంచి ప్రైవేట్ సంస్థల నుంచి కాకుండా ప్రభుత్వ సంస్థ అయినా విజయ డైరీ నుంచి కొనుగోలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశించింది. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం వివాదా స్పదం అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భక్తుల్లో ఆందోళన మొదలైంది. దేవాలయాల్లో లడ్డూ అంటేనే భక్తులు భయపడుతున్నారు. ఈ తరుణంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.




రాష్ట్రంలో అన్ని దేవాల యాల్లో విజయ డెయిరీ నెయ్యినే వాడాలంటూ ఆదేశాలు జారీ చేసింది. అందుకు అనుగుణంగా కరీంగనర్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన వేములవాడ, కొండగట్టు, ధర్మపురి దేవాలయాలకు విజయ డెయిరీ నెయ్యిని చేరవేసింది. విజయ నెయ్యితోనే లడ్డూ ప్రసాదం తయారు చేసి భక్తులకు ప్రసాదంగా అందించే పనిలో అధికార యంత్రంగం నిమగ్నమై ఉంది. ఉమ్మడి జిల్లాల్లోని ప్రముఖ ఆలయాల్లో లడ్డూ, పులిహోర ప్రసాదాలను భక్తులు ఎంతో పవిత్రంగా భావించి కొనుగోలు చేస్తుంటారు.

తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో తప్పిదం జరిగిందన్న ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో రాష్ట్ర దేవాదాయశాఖ అలర్ట్ అయ్యింది. ప్రధాన ఆల యాల్లో తాజా ఉత్తర్వులను తప్పకుండా పాటించాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రధాన ఆలయాల్లో విజయ డెయిరీ నెయ్యిని మాత్రమే వాడాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతకాలం వాడిన కరీంనగర్ డెయిరీ నెయ్యిని బంద్ చేసి విజయ డెయిరీ నెయ్యి కంటే కిలో 12రూపాయలు విజయ డెయిరీ నెయ్యి తక్కువకు లభిస్తుండటంతో ప్రభుత్వం నిర్ణయం ఆలయాలకు ఖర్చు తగ్గే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు

## మైసూరులో రేవ్‌పార్టీ!

- అపస్మారక స్థితిలో 15 మందికిపైగా యువతులు
- 50 మంది అరెస్ట్
- మైసూరు శివారులోని ఫామ్‌హౌస్‌లో అరాచకం
- శాంపిళ్లు సేకరణ
- చట్టపరమైన చర్యలు తప్పవన్న సీఎం సిద్ధరామయ్య

మైసూరు: కర్ణాటకలోని మైసూరులో మరో రేవ్‌పార్టీని పోలీసులు భగ్నం చేశారు. 50 మందికిపైగా అరెస్ట్ చేశారు. మైసూరు తాలూకాలోని మీనాక్షిపుర సమీపంలోని ఓ ప్రైవేటు ఫాం హౌస్‌లో రేవ్‌పార్టీ జరుగుతున్నట్టు సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేసి భగ్నం చేశారు. పోలీసులిచ్చిన సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఎఫ్‌సీఎల్) బృందం పార్టీలో డ్రగ్స్ వినియోగంపై తనిఖీలు చేపట్టింది.



పోలీసుల అదుపులో ఉన్న వారికి రక్త పరీక్షలు నిర్వహించారు. దాడి సందర్భంగా 15 మందికిపైగా యువతులు అపస్మారకస్థితిలో ఉన్నట్టు పోలీసులు గుర్తించారు.

రేవ్‌పార్టీపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీసులు దర్యాప్తు జరిపి చర్యలు తీసుకుంటారని చెప్పారు. పార్టీలో డ్రగ్స్ వినియోగాన్ని గుర్తించినట్టు పోలీసులు ఉన్నతాధికారులు తెలిపారు. పార్టీలో పెద్ద ఎత్తున మద్యం, సిగరెట్లు ఉపయోగించారని, పార్టీకి హాజరైన వారి నుంచి శాంపిళ్లు సేకరించామని, రిపోర్టుల కోసం ఎదురుచూస్తున్నామని పేర్కొన్నారు.

## పేలిన ప్రైవేట్ ట్రావెల్ బస్ టైర్

- పలువురికి తీవ్ర గాయాలు

జనగామ, మహానాడు: బెంగళూరు నుంచి వరంగల్ వైపు వస్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సు సోమవారం ప్రమాదానికి గురైంది. జనగామ మండలం యశ్వంతపూర్ వద్ద వరంగల్ జాతీయ రహదారిపై ప్రైవేట్ బస్సు బోల్తా పడింది. రన్నింగ్‌లో బస్సు టైర్ ఒక్కసారిగా పేలడంతోనే అదుపుతప్పి బస్సు



బోల్తా పడినట్లు తెలిసింది. బస్సులో ప్రయాణిస్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, 23 మందికి స్వల్ప అయినట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాతులను జనగామ జిల్లా ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా, బస్సు బోల్తా పడటంతో సుమారు కిలోమీటర్ మేర భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు సహాయక చర్యలు ముమ్మరం చేశారు.

# తెలంగాణలో ఉద్యోగ మేళా




- నెరవేరుతున్న నిరుద్యోగుల ఆకాంక్షలు
- పది నెలల్లోనే భారీగా నియామకాలు

హైదరాబాద్,మహానాడు: నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరుతున్నాయి. రాష్ట్రంలో గత ఏడాది కొత్త ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచీ... ఉద్యోగాల మేళా కొనసాగుతోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రభుత్వం ప్రక్షాళన చేసింది. అప్పటివరకు పెండింగ్ లో ఉన్న పరీక్షల ఫలితాలకు ఉన్న అడ్డంకులన్నీ తొలిగించి.. ఫలితాలు విడుదల చేయటంతో పాటు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందించింది.

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ను ప్రకటించింది. క్యాలెండర్ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను నిరంతర ప్రక్రియగా నిర్వహించే వినూత్న విధానాన్ని అనుసరిస్తోంది. దీంతో అటు నిరుద్యోగులకు ఉద్యోగ ధీమాతో పాటు ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, ఖాళీలన్నింటిలోనూ పారదర్శకంగా ఉండే విధానాన్ని అమలు చేస్తోంది.

గత ప్రభుత్వం పదేండ్లలో ఒకేసారి డీఎస్సీ వేసి 7857 టీచర్ పోస్టులు భర్తీ చేస్తే, కొత్త ప్రభుత్వం కేవలం పది నెలల వ్యవధిలోనే 11062 పోస్టులతో మెగా డీఎస్సీ 2024 నిర్వహించింది. జులైలో పరీక్షలు నిర్వహించి, రికార్డు వేగంతో సెప్టెంబర్ 30వ తేదీన ఫలితాలను వెల్లడించింది. ఎంపికైన అభ్యర్థులకు దసరాలోపు నియామక పత్రాలను అందించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.

గడిచిన 15 రోజుల్లోనే మెడికల్ అండ్ హెల్త్ బోర్డు 3967 పోస్టుల నియామకానికి వరుసగా మూడు భారీ నోటిఫికేషన్లు జారీ చేసింది.

సెప్టెంబర్ 11న 1,284 ల్యాబ్ టెక్నిషియన్, సెప్టెంబర్ 18న 2,050 నర్సింగ్ ఆఫీసర్ (స్టాఫ్ నర్స్) పోస్టులు, సెప్టెంబర్ 24న 633 ఫార్మసిస్ట్ (గ్రేడ్ 2) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయటం విశేషం.

రెసిడెన్షియల్ సొసైటీల పరిధిలోలో టీజీటీ, పీజీటీ, జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ పోస్టులన్నీ కలిపి.. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 8,304 మందికి నియామక పత్రాలను అందించింది.

### టీజీపీఎస్సీ

టీజీపీఎస్సీ ద్వారా 26 వివిధ నోటిఫికేషన్‌ల ద్వారా దాదాపు 17341 ఉద్యోగ నియామకాలు వివిధ దశల్లో ఉన్నాయి. వీటిలో ఇప్పటికే కొందరికీ నియామక పత్రాలు అందించింది. ఇటీవలే ఇరిగేషన్ విభాగంలో 687 మంది ఏఈఈలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందించారు.

గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన గ్రూప్ 4 ఫలితాలను టీజీపీఎస్సీ వెల్లడించింది. 8180 పోస్టుల నియామకాలకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. సంక్షేమ శాఖలలోని 581 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ల పోస్టులు, 53 డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టుల ఫలితాలు వెలువడ్డాయి.

గతంలో పేపర్ లీకేజీతో గందరగోళంగా మారిన గ్రూప్ 1 పరీక్షను కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేసింది. 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ ఇచ్చింది. జూన్ 9వ తేదీన గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించింది. 3,02,172 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయితే,నెల రోజుల్లోపల జులై 7న ప్రిలిమ్స్ ఫలితాలను ప్రకటించింది. అక్టోబర్ 21 నుంచి 27వ తేదీ వరకు మెయిన్స్ నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. షెడ్యూలు ప్రకారం గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షలను నిర్వహించనుంది.

### పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు

పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు అధ్వరంలో 2022లో నిర్వహించిన 16,929 మంది కానిస్టేబుల్ పోస్టుల ఫలితాలను కూడా గత ప్రభుత్వం వెల్లడించలేకపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వీరందరికీ ఉద్యోగ నియామక పత్రాలను కూడా అందించింది.

### మెడికల్ అండ్ హెల్త్ రిక్రూట్మెంట్ బోర్డు:

మెడికల్ అండ్ హెల్త్ రిక్రూట్మెంట్ బోర్డు 2022 డిసెంబర్లో నిర్వహించిన 7094 మంది స్టాఫ్ నర్స్ ఉద్యోగాల ఫలితాలు కూడా అప్పుడు పెండింగ్ లో పడ్డాయి. ఫలితాలను విడుదల చేసిన కొత్త ప్రభుత్వం వీరందరికీ ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చింది.

# డిస్కో డాన్సులు నేర్పిందే మీ చెల్లి

- బీఆర్ఎస్ ట్రోల్ చేస్తున్న ఫొటోల్లో తప్పు ఏముందో కేసీఆర్ భార్య శోభమ్మ చెప్పాలి.
- సిగ్గు లజ్జ ఉంటే బట్టలు లేకుండా తిరుగు
- ఉన్నత వర్గం అనే బలుపు బీఆర్ఎస్ కి ఉంది.
- ట్రోలింగ్‌పై కేటీఆర్, హరీష్ స్పందించాలి
- కేసీఆర్ భార్యకు మంత్రి కొండా సురేఖ సూటి ప్రశ్న

హైదరాబాద్,మహానాడు: ఇంచార్జి మినిస్టర్‌గా మెదక్ జిల్లాకు వెళ్ళాను. ఎంపీ రఘునందన్ చేనేత సమస్యలు చెప్పి, గౌరవంగా చేనేత మాల నా మెడలో వేశాడు. చేనేత మాల చేసేప్పుడు దాన్ని పరీక్షగా చూశాను. చేనేత వృత్తుల వారికి సంబంధించిన గౌరవప్రదమైన నూలు అది.

నాకు నిద్ర, తిండి లేకుండా చేస్తున్నారు. కొంతమంది పోగై నన్ను ట్రోల్ చేస్తున్నారు. మానసికంగా నన్ను వేధిస్తున్నారు. పద్మశాలి కుటుంబ సభ్యులు చాల ఆవేదనకు గురి అవుతున్నారు. నాకు మద్దతుగా కొందరు బీఆర్ఎస్ ఆఫీసుకు వెళ్తే వాళ్ళని కొట్టారు. అధికారం కోల్పోయి పిచ్చిపట్టి దుర్మార్గమైన ప్రచారాలు చేస్తున్నారు. చెప్పుకోలేని విధంగా ట్రోల్ చేస్తున్నారు.

మొన్నటి వరకు జైలుకు వెళ్లిన మీ చెల్లి విషయంలో నువ్వు బాధ పడలేదా? డబ్బులు ఇచ్చి సోషల్ మీడియాలో ట్రోల్ చేయిస్తున్నారు. కేటీఆర్, హరీష్ ఇంటి ఆడవాళ్లపై ట్రోల్ చేస్తే ఎలా ఉంటుంది? కేటీఆర్ ఖబడ్దార్, ఖబడ్దార్ కేసీఆర్. ఈ ట్రోలింగ్ వీడియోలను మీ చెల్లికి, తల్లికి చూపించు.

ఇకపై ట్రోలింగ్ చేస్తే ఊరుకునేది లేదు. అన్ని పార్టీల వాళ్లు నన్ను అక్కా అని, నా భర్తను బావ అని పిలుస్తారు. ఏదో ఒకరోజు ప్రజలు తిరగబడతారు. చేనేత కార్మికుల ఓట్లతో గెలిచి పద్మశాలి



బిడ్డను ఇంత అవమనపరుస్తారా? మానసిక వేదన కలిగించి కుటుంబాల్లో ఇబ్బంది పెడతారా?

నాకు మంత్రి పదవి ఇవ్వాల్సి వస్తుందనే కేసీఆర్, మహిళకు మంత్రిపదవి ఇవ్వలేదు. రెండోసారి అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ లో భారీ మార్పులు వచ్చాయి. బీఆర్ఎస్ నాయకులు డబ్బు మదం ఎక్కి పిచ్చిగా ప్రవర్తిస్తున్నారు. రఘునందన్ కాల్ చేసి క్షమించమని అడిగాడు. అక్కా క్షమించు కాళ్ళు మొక్కుతా అని రఘునందన్ అన్నాడు. సిగ్గు లజ్జ ఉంటే బట్టలు లేకుండా తిరుగు. ఇంకోసారి ఇలా చేస్తే కేటీఆర్ బట్టలు ఊడదీసి పరిగెత్తిస్తాం.

కేసీఆర్ భార్యకు సూటి ప్రశ్న.. బీఆర్ఎస్ నాయకులు ట్రోల్ చేస్తున్న ఫొటోల్లో తప్పు ఏముందో కేసీఆర్ భార్య శోభమ్మ చెప్పాలి. ఉన్నత వర్గం అనే బలుపు బీఆర్ఎస్ కి ఉంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు సంబంధించిన మహిళలపై ఇలాంటి ట్రోలింగ్ చేస్తున్నారు. పనులు కావాలంటే నా దగ్గరికి రండి అని గత పాలకులు ఇబ్బంది పెట్టారు. హరీష్ డీపీ పెట్టుకొని ట్రోల్ చేస్తున్నారు. కేటీఆర్ హరీష్ భేషరతుగా క్షమాపణ చెప్పాలి. డిస్కో డాన్సులు నేర్పిందే మీ చెల్లి.

### పద్మశాలి బిడ్డను ఇంత అవమానుపరిస్తారా?

- మంత్రి కొండా సురేఖపై ట్రోలింగ్‌పై పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ సీరియస్

రాష్ట్రంలో ఉన్న పద్మశాలి గుండెలు బాధపడుతున్నాయి. ఉద్యమాలు చేసి మంత్రిగా ఎదిగిన ఒక పద్మశాలి బిడ్డను ఇంత అవమానుపరిస్తారా? ఎస్సీ, ఎస్టీ, బీసీలం కన్నెర్ర చేస్తే బీఆర్ఎస్ ఉంటుందా? కేటీఆర్ స్థానంలో నేను ఉంటే క్షమాపణ చెప్పేవాడిని.

రాజకీయంగా విమర్శ చేయండి. కానీ ఒక బీసీ బిడ్డను ఇంత అవమానపరుస్తారా? కవిత లిక్కర్ స్కాం లో అరెస్ట్ అయితే కేసు గురించి మాత్రమే మాట్లడినం. మహిళల నాయకులపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ట్రోలింగ్ పై కేటీఆర్, హరీష్ స్పందించాలి. బీఆర్ఎస్ నాయకులు మహిళలకు ఇస్తున్న గౌరవం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు మహిళకు మంత్రి పదవి ఇవ్వని బీఆర్ఎస్ మహిళలకు గౌరవం ఏం ఇస్తారు..

## మోదీజీ! విపత్తు సాయమేదీ?

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ప్రశ్న

విజయవాడ, మహానాడు: బుడమేరు, కృష్ణానది వరదలతో ఆంధ్రప్రదేశ్‌కు, ప్రత్యేకించి విజయవాడ నగరానికి అపార నష్టం జరిగి నెల రోజులు అయినప్పటికీ కేంద్రం లోని మోడీ ప్రభుత్వం జాతీయ విపత్తు నిధి కింద ఒక్క రూపాయ కూడా విడుదల చేయకపోవడం శోచనీయమని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.



విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో సోమవారం మీడియా సమా వేశంలో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే... సెప్టెంబర్ 1,2 తేదీలలో విజయవాడకు జాతీయ విపత్తు సంభవించిందని, రూ. 7600 కోట్ల నష్టం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం నివేదిక పంపింది. 74 మంది మృతి చెందారు. 2.82 లక్షల కుటుంబాలు, 7 లక్షల మంది బాధితులు. 5 లక్షల ఎకరాల్లో పంట నష్టం. వేలాది కిలోమీటర్ల రోడ్లు ధ్వంసం. విద్యుత్ శాఖకు తీవ్ర నష్టం. అనేక పశువులు, మేకలు, గొర్రెలు, కోళ్ళు చనిపోయాయి.

కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర అధికారులు వరద తీవ్రతను, నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

జాతీయ విపత్తు అయినప్పటికీ, నెలరోజులు అయినప్పటికీ ఒక్క పైసా కూడా జాతీయ విపత్తు నిధి క్రింద విడుదల చేయకపోవడం గర్హనీయం. వెంటనే జాతీయ విపత్తు నిధి కింద రూ.7600 కోట్లు విడుదల చేయాలి. ఇక, 18 రాజ్యాంగ సవరణలు చేసి దేశమంతటా ఒకే సారి అన్ని ఎన్నికలు (జమిలీ) జరపాలని మోదీ ప్రభుత్వం నిర్ణయించడం పిచ్చి తుగ్లక్ నిర్ణయం. ఇది ఆచరణ సాధ్యం కాదు. ఇది క్రమేనా నియంత్రుత్వానికి దారి తీస్తుంది. సమాఖ్య వ్యవస్థకు విఘాతం. ప్రభుత్వానికి ఎన్నికల ఖర్చు తగ్గుతుంది, అభివృద్ధి పరుగులు తీస్తుంది అనడం అవివేకం. ఎన్నికల ఖర్చు బడ్జెట్ లో కేవలం 0.01 శాతం మాత్రమే. ప్రజాస్వామ్యం కోసం ఇది ఒక లెక్కలోకి రాదు. అభివృద్ధి చెందిన అమెరికా దేశంలో జమిలీ ఎన్నికలు లేవు. అధ్యక్ష,సెనేట్, గవర్నర్, హౌస్ ఆఫ్ రెప్రజెంటేటివ్స్ , స్థానిక సంస్థలకు విడివిడిగా ఎన్నికలు జరుగుతాయి.

## భవానీ దీక్ష స్వీకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

- 11 రోజులపాటు రాజకీయాలకు పూర్తి దూరం
- పూర్తిగా మహాశక్తి అమ్మవారి సేవకే పరిమితమైన సంజయ్
- 2011లో ఒక్కడితో మొదలైన బండి సంజయ్ భవానీ దీక్ష
- నేడు సంజయ్‌తోపాటు వేలాది మంది భవానీ దీక్ష స్వీకరణ
- 14 ఏళ్లుగా ప్రతి ఏటా క్రమం తప్పకుండా దీక్ష స్వీకరిస్తున్న సంజయ్
- నిత్యం వేలాది మందికి అన్నదానం చేస్తున్న బండి సంజయ్
- పేద, ధనిక తేడా లేకుండా పైసా ఖర్చు లేకుండా ప్రతి ఒక్కరూ దీక్ష చేపట్టేలా అన్నిరకాల ఏర్పాట్లు చేసిన కేంద్ర మంత్రి
- నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అత్యంత సుందరంగా ఆలయ ఆలంకరణ
- వెలుగు జిలుగులతో అలరారనున్న మహాశక్తి అమ్మవారి ఆలయం
- నిత్యం వేలాది మంది దర్శించుకునేలా ఏర్పాట్లు
- ప్రతిరోజు రాత్రి దాండియా ఉత్సవాలు నిర్వహించనున్న ఆలయ నిర్వాహకులు

కరీంనగర్,మహానాడు: శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు ఉదయం కరీంనగర్ లోని మహాశక్తి అమ్మవారి ఆలయంలో 'భవానీ దీక్ష' చేపట్టారు.

ఆయనతోపాటు వందలాది మంది బీజేపీ కార్యకర్తలు, నాయకులు భవానీ దీక్ష చేపట్టారు. ఈరోజు నుండి విజయదశమి వరకు బండి సంజయ్ రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటారు. సామాన్య భక్తుడివలే మహాశక్తి అమ్మవారి సన్నిధిలోనే ఎక్కువ సమయం గడపుతూ అమ్మవారిని సేవిస్తారు.

బండి సంజయ్ భవానీ దీక్ష చేపట్టడం 14వసారి. మహాశక్తి అమ్మవార్ల ఆలయ ప్రతిష్టాత్మక మహోత్సవం సందర్భంగా



2011లో తొలిసారిగా బండి సంజయ్ 'భవానీ దీక్ష' చేపట్టారు. ఆనాడుతో ఆయనతోపాటు మరో ఐదారుగురు మాత్రమే ఆనాడు దీక్ష చేపట్టారు. అధ్యాత్మకంగా హిందువులందరినీ ఏకతాటిపైకి తీసుకురావాలని, పేద, ధనిక అనే తేడా లేకుండా అందరూ భవానీ దీక్ష చేపట్టాలనే ఉద్దేశంతో బండి సంజయ్ ప్రోత్సహిస్తున్నారు.

ఖర్చుతో పనిలేకుండా, భవానీ దీక్ష చేపట్టాలంటే దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కరీంనగర్ లోని మహాశక్తి అమ్మవార్ల ఆలయంలోనే అన్ని ఏర్పాట్లు చేశారు. భవానీ దీక్ష చేపట్టే భక్తులందరికీ దేవాలయంలో చేపట్టే అన్ని రకాల పూజలు, సేవలు ఉచితంగా అందుబాటులో ఉంచారు. భగవంతుడికి భక్తులందరూ సమానమేనని చాటి చెప్పేందుకు ఎలాంటి రుసుం లేకుండా ఉచితంగా అమ్మవారిని దర్శించుకునేలా చర్యలు తీసుకున్నారు.

బండి సంజయ్ ప్రోత్సహంవల్ల నేడు కరీంనగర్ లో దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏటా వేలాది మంది భక్తులు 'భవానీ దీక్ష' చేపడుతున్నారు. ఎంపీగా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా, కేంద్ర మంత్రిగా బండి సంజయ్ అంచెలంచెలుగా ఎదుగుతున్నప్పటికీ భవానీ దీక్షను మాత్రం క్రమం తప్పకుండా కొనసాగిస్తూనే ఉన్నారు.

బండి సంజయ్ నిత్యం బిజీగా ఉన్నప్పటికీ ఈ 11 రోజులు మాత్రం భవానీ దీక్ష చేస్తున్న భక్తులతో మమేకమై ఆలయంలోనే అమ్మవారిని సేవిస్తూ నిత్య పూజలు చేయనున్నారు. నవరాత్రి ఉత్సవాలు పూర్తయ్యే వరకు భవానీ దీక్ష చేపడుతున్న వేలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. దేవాలయ ఆవరణలో అన్నదానం ఏర్పాటు చేశారు. బండి సంజయ్ సైతం వారితో కలిసి భోజనం చేస్తారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 01, అక్టోబర్ 2024 ||



## 3 సిలిండర్ల ఉచిత గ్యాస్

# పథకానికి ఎవరు అర్హులు?

2024 ఎన్నికలలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ పథకం ఎవరికి అందాలి ? ఇక్కడే పెద్ద ప్రశ్న ?



ఈ రాష్ట్రంలో ప్రభుత్వ సెన్సెస్ ప్రకారం గృహాలు 1 కోటి 55 లక్షలు అందులో తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు 1 కోటి 47 లక్షలు. అంటే ఇక్కడ ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన విషయం ఏమిటంటే... ఈ రాష్ట్రంలో ఉన్న ఉద్యోగస్తులు ఎన్ని కుటుంబాలు , రిటైర్ అయ్యి పెన్షన్ తీసుకున్న వారు ఎన్ని కుటుంబాలు, ఇన్కమ్ టాక్స్ పేయర్స్ ఎన్ని కుటుంబాలు? వ్యాపారస్తులు,ధనవంతులు అత్యధిక ధనవంతులు ఎన్ని కుటుంబాలు? ఆర్థికంగా బలంగా ఉండే కుటుంబాలు ఎన్ని? వీరందరూ కలిసి సుమారుగా 50 లక్షల కుటుంబాలు అనుకుందాం. అంటే దీనిని బట్టి తెల్ల రేషన్ కార్డులు అర్హత లేని వారి దగ్గర, దొంగ కార్డులు ఉన్నవి అని అర్థమవుతుంది.

ప్రభుత్వం పేద ప్రజల ఆర్థిక స్థితిని దృష్టిలో పెట్టుకొని, సంక్షేమం కోసం ఆసరాగా ఉండేందుకు ఎన్నికల సమయంలో సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. మరి ఆ 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల కొలమానం ఏమిటి?

ఏ ప్రభుత్వం దగ్గరయినా సామాన్య ప్రజల దగ్గర నుండి ప్రతి ఒక్కరూ కొనే వస్తువుల మీద, ఏదో ఒక రూపేణా ప్రజలు కట్టే టాక్స్ ల మీద వచ్చే ఆదాయం తప్ప, ఇంకొకటి కాదు అనేది అందరికీ తెలిసిందే. కట్టే పన్నులలో పేద ప్రజల ఆకలి తీర్చేందుకు, ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు ప్రభుత్వఆదరణ, సహాయం నిజమైన పేదవాడికి, నిజమైన అర్హునికి అందితే ఎవరు పెద్దగా మన టాక్స్ వృధా అవుతుందని బాధపడరు.

అలా కాకుండా ఎక్సర్సైజు చేయకుండా నిజమైన పేదలను,అర్హులను గుర్తించకుండా ఎన్నికల సమయంలో చెప్పేసాము. తెల్ల రేషన్ కార్డు ఆధారంగా 1 కోటి 47 లక్షల మందికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇచ్చేద్దామని ప్రభుత్వం అనుకుంటే.. అన్ని వర్గాల ప్రజలు, (అందరూ ఏదోక రూపేణా పన్ను కట్టే వారే కాబట్టి) బాధపడే అవకాశం ఉంది. మూడు సిలిండర్ల ఉచిత పథకం అర్హులతోబాటు అనర్హులకు అందిందని భాదపడేవారు చాలామంది ఉంటారు.

మొదటగా ఈ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డులు అర్హులకే ఉన్నాయా? లేదా? గత ప్రభుత్వంలో ఇష్ట ప్రకారం పంపిణీ చేశారా! (రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విరివిగా తెల్ల రేషన్ కార్డులు ఇచ్చారు అవే ఇప్పటికీ కొనసాగుతున్నాయి) అందరికీ కూడా ఈ రాష్ట్రంలో1 కోటి,55 లక్షల కుటుంబాలు ఏంటి ? తెల్ల రేషన్ కార్డులు 1,47 లక్షలు ఏంటి.? అని ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోయేవారే మరి దీనికి ప్రభుత్వమే పరిష్కారం కనుగొనాలి. ప్రజలు రాజకీయ పార్టీలు సహకరించాలి.

కేంద్ర ప్రభుత్వం నెలనెలా ఇస్తున్న ఉచిత బియ్యం పథకం, ఈ రాష్ట్రంలో 65 లక్షల కార్డులకు మాత్రమే ఇస్తుంది. వారి సర్వే ప్రకారం ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు 65 లక్షలని వారి లెక్క. అసలే ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న మన రాష్ట్రం, ప్రభుత్వ పథకాలు అనర్హులకు కూడా అందితే ప్రజలు ప్రభుత్వాన్ని కామెంట్ చేస్తారు. దీనికి ప్రజల సహకారంతోటి రాజకీయ పార్టీల సహకారంతో, నిజమైన అర్హులకు ఏ ప్రభుత్వ పథకమైన అందాలి అనేది సామాన్య ప్రజల అభిప్రాయం. న్యాయం కూడా.

దీపావళి నుండి ఈ మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఈ లోపల నిజమైన అర్హుదారులను గుర్తించి వారికే అందజేయాలి. లేదా అంత సమయం లేకపోతే ఇంకొంత సమయం తీసుకోనైనా, అర్హుదారుల లిస్టు తయారు చేసుకోవాలి.

లేకపోతే ఒకసారి ఇవ్వడం మొదలుపెట్టిన తర్వాత మరల ఆపివేస్తే, ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. కావున ప్రభుత్వం విజ్ఞతతో ఆలోచించి.. ప్రజల ఇతర రాజకీయ పార్టీల సహకారం తీసుకుని, వాస్తవాలను వారి ముందు ఉంచి పథకం అమలు చేస్తే పన్ను కట్టే ప్రజలు సంతోషిస్తారు.

- కరణం భాస్కర్

రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు,

73861 28877.

# మూసీ ప్రాజెక్ట్ పేరుతో దేశంలోనే అతి పెద్ద కుంభకోణం

**మొదటి పేజీ తరువాయి..**

మీరు అధికారంలోకి వచ్చి 300 రోజులు దాటింది. ఇప్పటికీ మీ హామీల అమలు సంగతి గురించి చెప్పటం లేదు. ఏ ప్రాధాన్యం లేకుండా రూ. లక్షా 50 వేల కోట్ల ఖర్చు చేస్తారా?

ఆక్రమణలకు సంబంధించి నేరం చేసిందెవరు? శిక్ష వేసేదెవరికి 1994 లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడే పట్టాలు వచ్చాయని ప్రజలు చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే వాళ్లు రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. ప్రజలు మీలాగ అయాచితంగా లక్కీ డ్రా లో వచ్చినట్లు ఎదగలేరు.

మూసీ నది ప్రక్షాళన పేరుతో రూ. లక్షా 50 వేల కోట్ల ఖర్చు చేస్తారంట. 2400 కిలోమీటర్ల నమామీ గంగా ప్రక్షాళన కోసం మొత్తం ఖర్చు చేసిందే 40 వేల కోట్లు. మాత్రమే. 55 కిలోమీటర్ల మూసీ సుందరీకరణకు రూ. లక్షా 50 వేల కోట్లా? దీని వెనుక ఉన్న మతలబు ఏంటీ? ఇది స్కాం కాకపోతే ఏంటి? కూల్చాల్సి వస్తే ముందు హైడ్రా, జీహెచ్ఎంసీ బిల్డింగ్ లను కూలగొట్టాలే. అవి నాలాల మీద ఉన్నాయి.

కాళేశ్వరంతో వచ్చే ఆదాయం ఎంత అన్నట్లు మమ్మల్ని అప్పుడు అడిగారు. ప్రపంచంలోనే బహుళార్థ ప్రాజెక్ట్ కాళేశ్వరం ప్రాజెక్ట్. లక్షల ఎకరాలకు నీళ్లు, హైదరాబాద్ కు నీళ్ల కరవు లేకుండా చేసిన ప్రాజెక్ట్ కాళేశ్వరం. దానికి రిటన్ ఆన్ ఇన్వెస్టిమెంట్ ఎంత అని అడిగారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తో దేశంలోనే వరి ఉత్పత్తిలో తెలంగాణ నంబర్ వన్ అయ్యింది. నీళ్ల కరవు లేకుండా పోయింది.

మరి మూసీ ప్రాజెక్ట్ తో మురిసె రైతులెంత మంది? ఒక్క ఎకరానికైనా కొత్తగా నీళ్లు వస్తాయా? మరి అలాంటిది ప్రాజెక్ట్ కు లక్షా 50 వేల కోట్లా ఖర్చు ఎందుకు? మూసీ ప్రాజెక్ట్ కు లక్షా 50 వేల కోట్లంటే అది కాంగ్రెస్ కు రిజర్వ్ బ్యాంక్ లాంటిదే. సబర్మతి ప్రాజెక్ట్ కు 7 వేలకు పైగా ఖర్చు అయ్యింది. యుమునా నది ప్రక్షాళనకు వెయ్యి కోట్లు ఖర్చు అయ్యింది.

థేమ్స్ నదికి కూడా వాళ్లు ఖర్చు చేసింది రూ. 40 వేల కోట్ల మాత్రమే. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఎవరికీ ప్రయోజనం, దీనికోసం రేవంత్ రెడ్డిని ఎవరు ఒత్తిడి చేస్తున్నారు. పక్క రాష్ట్రంలో ఫించన్ పెంచారు. మరి రేవంత్ రెడ్డి ఎందుకు పెంచటం లేదు. ఇప్పటి వరకు రైతుబంధు లేదు. ఇచ్చిన హామీలు ఒక్కటి అమలు చేయలేదు.

. సావాస దోషంతో శ్రీధర్ బాబు కూడా ముఖ్యమంత్రి మాదిరిగా చెడిపోయిండు. చిన్న పిల్లల ఆవేదన హైకోర్టుకు అర్థమైంది మీకు కావటం లేదా? రేవంత్ రెడ్డి ని తిట్టిన తిట్లు చూస్తుంటే నాకే బాధేస్తోంది. ఇంతవరకు ఇలాంటి తిట్లను నేను వినలేదు.




నీ అయ్య జాగీరా రూ. లక్షా 50 వేల కోట్లు నీ విలాసాలకు ఖర్చు చేయటానికి? హైకోర్టు చాలా స్పష్టంగా ప్రభుత్వాన్ని ఆక్షేపించింది. అవసరమైతే న్యాయం కోసం సుప్రీంకోర్టుకు కూడా వెళ్తాం. పేదవాళ్లతో పెట్టుకోవటం మంచిది కాదని కాంగ్రెస్ నాయకులు మీ రేవంత్ రెడ్డికి చెప్పండి.

ఎస్టీపీలను మేమే పూర్తి చేశాం. 15 బ్రిడ్జిలను మేమే మంజూరు చేశాం. ఇక దేనికి మీరు లక్షా 50 వేల కోట్లు ఖర్చు పెడుతున్నారు. మురికి నీళ్లను బాగు చేయకపోతే నేను ముఖ్యమంత్రి ఎట్ల అవుతా అంటాడు. ఎస్టీపీ లను అందుకే కట్టామన్న విషయం ముఖ్యమంత్రికి తెల్వదు. ఆయనకు సబ్జెక్ట్ తెలియదు. ఎస్టీపీ లేదు కనుక ఇళ్లు కూలగొడుతామంటే%ూ%హైదరాబాద్ లో ఒక్క ఇళ్లు మిగలదు.

మీ ఊళ్లో మీ ఇల్లే ఎఫ్టీఎల్ లో ఉంది. మీ బ్రదర్ ఇళ్లు కూడా ఎఫ్ టీఎల్ లో ఉంది. నీకు చిత్తశుద్ధి ఉంటే ముందు నీ ఇళ్లు, నీ అన్న ఇళ్లు కూలగొట్టు. జంట జలశయాలకు 500 మీటర్ల వరకు ఎలాంటి నిర్మాణాలు ఉండొద్దని మీరే జీవోలు ఇచ్చారు. ముందు మీ మంత్రులు, ఎమ్మెల్యే ఇళ్లు కూలగొట్టు. ఆ తర్వాత పేదల మీదికి రా.

# ప్రమాణాల మెరుగుదల, టీచర్స్ కెపాసిటీ బిల్డింగ్‌పై దృష్టి పెట్టండి



**మొదటి పేజీ తరువాయి..**

ఫలితాల మెరుగుదలలో ఎస్ఎంసి సభ్యులకు మరింత అర్థవంతమైన భాగస్వామ్యం కల్పించాలని కోరారు. స్కూళ్ల నిర్వహణపై ఫీడ్ బ్యాక్ కోసం రూపొందించిన యాప్‌లలో ఎస్ఎంసి సభ్యులు చేయాల్సిన పనులను ప్రధానోపాధ్యాయులు చేయవద్దని అన్నారు. ఎస్ఎంసి సభ్యుల అభిప్రాయ సేకరణకు ప్రత్యేకమైన యాప్ డిజైన్ చేయాల్సిందిగా మంత్రి సూచించారు. ప్రతిస్కూలుకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌ను వెంటనే సమకూర్చాలని మంత్రి ఆదేశించారు.

విద్యాకానుకకు సంబంధించి బాలురు, బాలికలకు ఒకేరకమైన ప్యాట్రన్ ఉండేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు అందజేసే పాఠ్యపుస్తకాల్లో ఎట్టి పరిస్థితుల్లో రాజకీయపరమైన రంగులు, కంటెంట్ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కోసం వేలకోట్లు ఖర్చుచేస్తున్నా హాజరుశాతం కేవలం 70శాతం మాత్రమే ఉండటానికి గల కారణాలను అన్వేషించాలని, హాజరుశాతం పెరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యార్థులకు ఇస్తున్న బ్యాగులు, షూస్, డిక్షనరీల నాణ్యతపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా, సమగ్రశిక్ష అభియాన్ స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్ నీకు రేషం ఉంటే దిగిపో..

- హైడ్రా బూచి చూపి బిల్డర్ల దగ్గర డబ్బులు వసూలు చేసి హైకమాండ్‌కి డబ్బులు పంపడానికి
- రుణమాఫీ చేయకుంటే నీ భరతం పట్టుడు ఖాయం
- రైతు హామీల సాధన సదస్సులో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

**హైదరాబాద్,మహానాడు:**

రేవంత్ రెడ్డి అధికారం నెత్తికి ఎక్కి ఎవరినీ లెక్కజేయని స్థాయికి ఎదిగిండు. కేసీఆర్‌కి 6 ఏళ్లు పడితే.. రేవంత్ కి మూడు నెలలే పట్టింది. మోసానికి దగాకు మారుపేరు రేవంత్. రెండింటి కోసం రేవంత్ ఇదంతా చేస్తున్నాడు. హైడ్రా బూచి చూపి బిల్డర్ల దగ్గర డబ్బులు వసూలు చేసి హైకమాండ్ కి డబ్బులు పంపడానికి. మూసీ ప్రక్షాళన పేరుతో లక్షన్నర కోట్లలో వచ్చే కమీషన్ కోసం.

హైకోర్టు హైడ్రాపై స్పందించింది. ఈరోజు శుభదినం. హైకోర్టు తప్పు పట్టింది అధికారులను కాదు రేవంత్ రెడ్డిని. రేవంత్ నీకు రేషం ఉంటే దిగిపో..

మూసీ, హైడ్రా బాధితులకు మేము అండగా ఉంటాం. హామీల మీద రోడ్ మ్యాప్ ప్రకటించాలి. ఇప్పటివరకు ఎంత రుణమాఫీ అయ్యిందో పబ్లిక్ పోర్టల్లో పెట్టాలని డిమాండ్ చేస్తున్న.రుణమాఫీ చేయకుంటే నీ భరతం పట్టుడు ఖాయం. పేదల కన్నీళ్ళలో కాంగ్రెస్ కొట్టుకుపోతుంది బీ కేర్ ఫుల్.

మోసానికి, దగాకు మారుపేరు రేవంత్ . రాహుల్ గాంధీని కూడా బోల్తా కొట్టించారు. కేసీఆర్ కూడా అలవికాని హామీ ఇచ్చారు. అడ్రస్ లేకుండా పోయారు.రుణమాఫీ చేస్తా అంటే.. రేవంత్ ను నమ్మి రైతులు ఓట్లు వేశారు. కేసీఆర్ ను ఓడించాలని ప్రజలు, విద్యార్థులు, ప్రజాస్వామిక వాదులు కాంగ్రెస్ కు ఓటు వేశారు. ఆరు గ్యారంటీలలో ఒక్క ఉచిత బస్సు తప్ప ఏమీ అమలు కాలేదు. 17900 కోట్లు రుణమాఫీ చేశామని సిఎం కార్యాలయం ప్రకటించింది తప్ప ఎక్కడా లెక్కలు చెప్పలేదు. దమ్ముంటే ఎంత అయ్యిందో లెక్కలతో సహా ప్రజా పోర్టల్ లో పెట్టాలని డిమాండ్ చేస్తున్న.

బిజెపి, మోడీ మాట ఇస్తే తప్పరు. ఎరువుల కోసం లైన్లు కట్టే దౌర్భాగ్య స్థితి లేకుండా... కాంగ్రెస్ మూసేసిన రామగుండం ఎరువల ఫ్యాక్టరీని 6300 కోట్లతో ప్రారంభించి తెలంగాణలో ఎరువుల కొరత లేకుండా చేసిన మహనీయుడు మోదీ. దేశవ్యాప్తంగా రైతులకు 6 వేల రూపాయలు ఇస్తున్న ప్రభుత్వం బీజేపీ.

మిస్టర్ రేవంత్ రెడ్డి.. ఇంత పెద్ద నిర్ణయం తీసుకొనే ముందు ప్రజాప్రతినిధులను సంప్రదించావా ?

క్యాబినెట్ లో చర్చించావా ? MLA లకు చెప్పావా ? ఈయన్ను చూస్తే పేదల ఇళ్లను కూల్చి పేదల ఉసురు పోసుకున్న సంజయ్ గాంధీ గుర్తుకు వచ్చాడు. ఆయన వారసుడు ఈయన. హుస్సేన్ సాగర్ జలవిహార్, ప్రసాద్ imax, ప్యారడైజ్ ఎవరు కట్టారు. అవి వదిలిపెట్టి పేదల కొంపలు కూల్చే అధికారం నీకు ఎవడు ఇచ్చాడు. రెండింటి కోసం రేవంత్ ఇదంతా చేస్తున్నాడు. బిల్డర్ల దగ్గర డబ్బులు వసూలు చేసి హైకమాండ్ కి డబ్బులు పంపడానికి. మూసీ ప్రక్షాళన కాదు లక్షన్నర కోట్లలో వచ్చే కమీషన్ కోసం.

# హైదరాబాద్ నగరం... భిన్న సంస్కృతుల నిలయం

- ఓనం వేడుకల్లో తెలంగాణ మంత్రి సీతక్క

**హైదరాబాద్,మహానాడు:**

హైదరాబాద్ నగరం ప్రతి ఒక్కరిని అక్కున చేర్చుకుంటుందని, అందుకే వివిధ రాష్ట్రాలకు,ప్రాంతాలకు చెందినవారు ఇక్కడికి రావడానికి ఇష్టపడటమే కాక, వారి సొంత ప్రాంతంగా భావిస్తారని తెలంగాణ రాష్ట్ర పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.

శేరిలింగంపల్లి,నల్లగండ్ల మళయాళీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓనం వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 20 గెటెడ్ కమ్యూనిటీలకు చెందిన దాదాపు 800లకు పైగా ఉన్న మళయాలీ కుటుంబాలు నల్లగండ్లలోని ఎపిస్టెమో విధ్యాసంస్థలో నిర్వహించిన వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీక్కతోపాటు ప్రత్యేక అతిధిగా అన్విత గ్రూప్ సీఎండీ అచ్యుత రావు బొప్పన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ హైదరాబాద్ నగరం




భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అన్నారు. ఇక్కడ ప్రతి ఒక్కరూ తమ సంస్కృతి సంప్రదాయాలను ఎంతో ఘనంగా జరుపుకుంటారన్నారు. ప్రభుత్వం సైతం ఎలాంటి తారతమ్యాలకు తావివ్వకుండా, ప్రతి ఒక్కరిని కడుపున పెట్టుకొని చూసుకుటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నగరానికి భారీ సంస్థలు పెట్టుబడి పెట్టడానికి,తమ వ్యాపారాలను విస్తరించడానికి ముందుకొస్తున్నాయన్నారు.

బొప్పన అచ్యుతరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ పండుగ వచ్చినా అందరూ కలసి కట్టుగా చేసుకుంటారని, ఒక కుటుంబంలా వ్యవహరిస్తారన్నారు. ఇలాంటి అద్భుతమైన వేడుకలో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. అందరి అదరాభిమానాలతో హైదరాబాద్, విశాఖపట్నం, దుబాయ్, అమెరికాలలో ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు నిర్వహిస్తున్నామని వివరించారు. గత 20 సంవత్సరాలుగా దుబాయ్ ప్రస్థానం నుండి తమ సంస్థతో మలయాళీ కుటుంబాలకు ఉన్న అనుబంధం ప్రత్యేక మైనదన్నారు.

వేడుకలో బాగంగా పుష్పాలంకరణ, గోషయాత్ర, కేరళ క్రీడలతో కూడిన ఓనంకలి,అరిటాకులతో నిర్వహించే సద్య, మళయాలీల సంస్కృతిక నృత్యమైన కథాకళి తదితర కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. వివిధ పోటీలలో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. కార్యక్రమంలో అన్వితా గ్రూపు డైరెక్టర్ నాగభూషణం బొప్పన తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్టుంది

- బీజేపీ నేతల విమర్శలపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల ఫైర్

**హైదరాబాద్,మహానాడు:**

చాలా మంది రైతులకు రుణమాఫీ జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం మీద బీజేపీ ఆరోపణ చేయడం వెయ్యి ఎలుకలు తిన్న పిల్లి కాశీకి పోయినట్లు ఉందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

2022 కల్లా రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న వాగ్దానాలు ఏమయ్యాయి? రైతుల ఆదాయం రెట్టింపు కాదు కదా, గత పది సంవత్సరాలలో పెరిగిన ఖర్చులతో పోల్చుకుంటే నికరాదాయం పెరగని వాళ్ళందరికి మీ దగ్గర సమాధానం ఉందా? స్వామినాధన్ కమిటీ సిఫారసులను అమలు చేసి, రైతులను ఆదుకోమని, రాజధాని వీధులకు వచ్చి నిరసన వ్యక్తం చేస్తున్న వారి విజప్తులు ఎప్పుడన్న పట్టించుకొన్నారా?

బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఏ ఒక్క రాష్ట్రంలోనైనా రుణమాఫీ చేసి చూపించగలరా? కొన్ని లక్షల కోట్లు ఎగ్గొట్టిన పారిశ్రామిక వేత్తలనుండి నిధులు రికవరీ చేసి దేశవ్యాప్తంగా ఉన్న రైతుల రుణమాఫీ చేయగల నిబద్ధత మీకుందా? కాంగ్రెస్ ప్రభుత్వం తమ మానిఫెస్టోలో ప్రకటించిన విధంగా రైతులకు భరోసా కల్పించే బాధ్యత మాది.

ఇప్పటికే సన్న వడ్లను రూ.500 బోనస్ ప్రకటించాం. పంటలకు అన్నిటికీ మద్దతు ధరతో కొనే విధంగా ఈ ప్రభుత్వము కృషి చేస్తున్నది. రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. దీనికి తగ్గట్టుగానే గత యాసంగిలో కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోయిన, రైతుల ప్రయోజనాలే పరమావధిగా ఈ ప్రభుత్వం 392 కోట్ల రుపాయలు వెచ్చించి రైతుల నుండి కందులను, సోయాబీన్ లను, శనగలను, పొద్దుతిరుగుడును, జొన్నలను మద్దతు ధరతో కొనుగోలు చేయడం జరిగింది.

కేంద్రంలో రాష్ట్ర ప్రయోజనాల గురించి, రాష్ట్ర రైతాంగ ప్రయోజనాల గురించి మాట్లాడని వారు, ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికస్థితి అంతంత మాత్రంగా ఉన్నా కూడా, మాటకు కట్టుబడి, ఇచ్చిన హామీలు నెరవేరుస్తుంటే, వారి అక్కసు ఈ విధంగా వ్యక్తం చేస్తూ మాట్లాడటం సరికాదని యావత్తు తెలంగాణ అభిప్రాయం.

గత పదేళ్లుగా బిజెపి ప్రభుత్వం అమలు చేయని వందల హామీలలో 'భారత రైతులకు కనీసం మద్దతు ధర విషయం ఇచ్చిన హామీ' ఈ హామీ అమలు చేయక పోవడం వలన తెలంగాణ రాష్ట్ర రైతులే గత తొమ్మిదేళ్లలో 2 లక్షల కోట్ల రూపాయలు నష్టపోయారు.

2023-24 సంవత్సరానికి CACP అంచనా వేసిన క్వింటాలు ధాన్యం సమగ్ర ఉత్పత్తి ఖర్చు 1911 రూపాయలు కాగా, స్వామినాథన్ కమిషన్ సిఫారసు ప్రకారం క్వింటాలు మద్దతు ధర 2876 రూపాయలుగా ప్రకటించాల్సిన కేంద్ర ప్రభుత్వం, గతంలో ఇచ్చిన హామీని ఉల్లంఘించి తప్పుడు పద్ధతుల్లో లెక్కించి, క్వింటాలు ధాన్యానికి ప్రకటించిన ధర కేవలం 2203 రూపాయలు మాత్రమే.

ఫలితంగా రాష్ట్ర రైతులు ప్రతి క్వింటాలుకు 664 రూపాయలు నష్టపోయారు. దీనిపై బీజేపీ పెద్దలు దీక్ష చేసినట్లైతే తెలంగాణ రైతాంగం వారికి రుణపడి ఉండేది. ఆహార భద్రత చట్టం క్రింద కేంద్రం ప్రధానంగా బియ్యం, గోధుమలను మాత్రమే వివిధ రాష్ట్రాల నుండీ కొంత ఎక్కువ మోతాదులో సేకరిస్తున్నది. ఇది ఒకరకంగా



మోనోక్రాపింగ్ కు దారితీసి, పర్యావరణ సంక్షోభానికి కూడా కారణమవుతున్నది.

కేంద్ర ప్రభుత్వ సంస్థ నాఫెడ్ ద్వారా, పప్పు ధాన్యాలను నూనె గింజలను ఒక మేరకు సేకరిస్తున్నా, వాటి పరిమాణం చాలా తక్కువ. పైగా అన్ని రాష్ట్రాల లోనూ వీటిని ప్రతి సంవత్సరం సేకరించడం లేదు.

చిరు ధాన్యాలను కూడా ఆహార భద్రత చట్టం క్రింద పంపిణీ చేయాలని నిర్ణయించినా, దాని అమలును రాష్ట్రాల విచక్షణకు వదిలేశారు. కనుకనే, తెలంగాణ సహా, అనేక రాష్ట్రాలు తమ రాష్ట్రాలలో పండుతున్న చిరు ధాన్యాలను సేకరించడం లేదు. పంపిణీ చేయడం లేదు.

రాష్ట్రంలో ఉన్న కేంద్ర ప్రభుత్వము పంటలభీమా పథకంలో రైతువాటా కూడా కట్టడానికి సిద్ధపడుతుండగా, దేశవ్యాప్తంగా ఉన్న రైతులకు కేంద్ర ప్రభుత్వము అటువంటి ప్రయత్నం చేయకపోవడం శోచనీయం. ఆర్థికవనరులు మితంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వమే రైతుకూలీలకు భరోసా, కౌలు రైతు కుటుంబాలకు ఆర్థికసాయం ప్రకటించి, అమలు ప్రయత్నాలు చేసే సందర్భములో కేంద్ర పెద్దలు పెద్దమనస్సులో సహకరించాల్సింది పోయి విమర్శలు చేయడం వారిని వారు దిగజార్చుకోవడమే.

ఇప్పటికైనా రైతు ఉద్యమం సందర్భంగా అమరులైన 708 మందికి పైగా రైతు కుటుంబాలకు తక్షణ పరిహారం చెల్లించి, రైతుల డిమాండ్లు పరిష్కరించేవిధంగా ప్రయత్నాలు చేయాల్సిందిగా తెలంగాణ రైతాంగం తరపున బిజెపి పెద్దలకు విజప్తి చేస్తున్నాను.

రుణమాఫీ 2024లో అక్కడక్కడా ఏర్పడుతున్న సాంకేతిక సమస్యలను ఒక్కొక్కటి పరిష్కరించుకుంటు అర్హులైన ప్రతి ఒక్క రైతు కుటుంబానికి వర్తింపచేసే విధంగా చర్యలు తీసుకొంటున్నామని, దానిమీద ఏమైన సందేహాలు బిజెపి పెద్దలు స్వయంగా వచ్చి నివృత్తి చేసుకోవచ్చుని, రైతాంగాన్ని గందరగోళంలో నెట్టొద్దని విజప్తి చేశారు.

ఇప్పటివరకు 22 లక్షల మందికి 18 వేల కోట్లు రుణ మాఫీ చేసాం. రుణమాఫీ కానివారికి సంబంధించి కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వే చేపట్టడం జరిగింది. అదేవిధంగా ఆధార్ వివరాలు సరిగాలేని ఖాతావివరాలు కూడా సరిచేయడం జరిగింది. వీరిలో 2 లక్షలలోపు రుణం ఉన్న కుటుంబాలన్నింటికి రుణమాఫీ చేసి, తర్వాత ఇంకా మిగిలి ఉన్న 2 లక్షలకు పైన ఉన్న కుటుంబాలకు షెడ్యూలు ప్రకటించి దాని ప్రకారం మాఫీ చేస్తాం.

రుణమాఫీ 2024 అమలుకు మా నాయకుడు రాహుల్ గాంధీగారు ప్రకటించిన తేదీ నుండి తీసుకొంటే రుణమాఫీ వర్తించే కుటుంబాలు తక్కువగా ఉండటం చేత, 12 డిసెంబర్2018 నుండి తీసుకొని, గత ప్రభుత్వము రుణమాఫీ చేయని కుటుంబాలకు కూడా వర్తింపచేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులపై గల ప్రేమను అర్థం చేసుకోవచ్చని తెలిపారు.

భారతదేశ వ్యాప్తంగా రైతులందరికి రుణమాఫీ ప్రకటించి అమలు చేసింది మన్మోహన్ సింగ్ గారి ఆధ్వర్యంలోని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం, తరువాత రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల మేరకు రుణమాఫీ ప్రకటించి అమలు చేసిన మొట్టమొదటి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ. అదికూడా అధికారంలోకి వచ్చిన మొదటి పంటకాలంలోనే.

వీలయితే పిఎంకిసాన్ కింద రైతులకు అందించే సహాయాన్ని పెంచాలని, కుటుంబానికి సంవత్సరానికి 6000 కాకుండా ఎకరానికి 7500 ఇచ్చినట్లైతే భారతదేశ యావత్ రైతాంగం వారికి రుణపడి ఉంటుంది.

గత పది సంవత్సరాలలో కేంద్రంలో మరియు రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాలు ఒకదాని మీద ఒకటి పరస్పర నిందలు మోపుకుంటు, రాష్ట్ర రైతు ప్రయోజనాలను పూర్తిగా కాలరాశారని, తమ ప్రభుత్వం ఆ విధంగా కాకుండా రైతులను ఆదుకునే విషయంలో రాజకీయాలను పక్కన బెట్టి కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని భావిస్తున్నది.

అందుకు తెలంగాణలో ఉన్న మీరందరూ కూడా మాతో పాటు కలిసి కట్టుగా కేంద్రప్రభుత్వం నుండి తెలంగాణ రాష్ట్రానికి నిధులు వచ్చే విధంగా పనిచేయాలని కోరుకుంటున్నాను.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ||మంగళవారం 01, అక్టోబర్ 2024||


## ఆకాశంలో ఇద్దరు చందమామలు



ఆకాశంలో ఇవాళ అద్భుతం జరగబోతోంది. అందరి మనసులు దోచేసే ఆ చందమామ ఇవాళ మినీమూన్‌గా పిలవబడే మరో చిట్టి చందమామతో ఆకాశంలో కనువిందు చేయనున్నాడు. ఇది ఒక గ్రహశకలం అనీ, అది భూమిని ఢీకొట్టదని నాసా నిర్ధారించింది.

సెప్టెంబర్ 30 వ తేదీ నుంచి ఈ మినీమూన్ భూమి చుట్టూ దీర్ఘవృత్తాకార కక్ష్యలో పరిభ్రమిస్తుంది. దీని పరిమాణం మన చంద్రుడితో పోలిస్తే 350000 రెట్లు చిన్నది. చంద్రుడి వ్యాసం 3476 కి.మీ. కాగా, మిని చంద్రుడి వ్యాసం కేవలం 10 మీటర్లు మాత్రమే. సాధారణంగా ఇది కంటికి కనిపించదు. అర్ధరాత్రి 1 గం. 30 ని. ల తర్వాత చంద్రుని పక్కనే మరో మినీ చంద్రుడిని టెలిస్కోప్ లో వీక్షించవచ్చు.

రాబోయే రెండు నెలలపాటు చంద్రుని చుట్టూ చిట్టి చందమామ ప్రదక్షిణం చేయనున్నాడు. భూమికి ఉన్న సహజ ఉపగ్రహం చంద్రుడు మాత్రమే! ఐతే, ఈ చంద్రునికి ఉపగ్రహంగా ఓ గ్రహశకలం రెండు నెల్లపాటు పరిభ్రమించనుంది.

- సూరజ్ భరద్వాజ్

# విశిష్ట అతిథి అశోక్ గజపతి రాజు

- గుంటూరులో పీవీజీ రాజు శతజయంతి సభ
- ఆహ్వానించిన గజల్ శ్రీనివాస్, వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి



**గుంటూరు, మహానాడు:** ఠాగూర్ మెమోరియల్ ట్రస్ట్ కార్యదర్శి, రెడ్ క్రాస్ ఉపాధ్యక్షుడు పి. రామచంద్ర రాజు ప్రముఖ గాయకుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ సోమవారం విజయనగరంలో పి. అశోక్ గజపతి రాజు స్వగృహంలో కలిసి అక్టోబర్ చివరి వారంలో గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరుప తలపెట్టిన పూసపాటి విజయరామ గజపతి రాజు శత జయంతి సభకు విశిష్ట అతిథిగా హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు. పీవీజీ రాజు మనసున్న మహారాజని, దాతృత్వానికి ప్రతీకగా తెలుగు ప్రజల మనస్సులలో చిరస్థాయిగా నిలిచిన మహనీయుని శత జయంతి సభ గుంటూరులో ఘనంగా జరపడానికి కృషి చేస్తున్నామని పి.అశోక గజపతి రాజుకి తెలిపారు.

పీవీజీ రాజు శతజయంతి సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ఆహ్వానించామని వారు సామకూలంగా స్పందించారని అశోక గజపతి రాజుకు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేస్తున్న సంస్థలను, నిస్వార్థంగా కృషి చేస్తున్న మహనీయులను, పౌర సంస్థల ప్రతినిధులను ఆహ్వానిస్తున్నామని నేటి యువత పివిజి రాజును ఆదర్శంగా తీసుకుని సేవా తత్పరతను పెంచుకోవాలనే ఉద్దేశ్యంతో శతజయంతి సభను నిర్వహిస్తున్నామని వివరించారు.

గుంటూరులో జరిగే రాజు శతజయంతి సభకు విశిష్ట అతిథిగా హాజరవడానికి అంగీకరించిన పి.అశోక గజపతిరాజుకు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# పార్టీ శ్రేణులు పట్టభద్రుల ఓట్లు నమోదు చేయాలి

- ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**విజయవాడ,మహానాడు:**
కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఒక బాధ్యతగా తీసుకుని పెద్ద ఎత్తున ఓట్లు నమోదు చేయాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తూర్పు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ పట్టుభద్రుల ఎన్నికల్లో ఓటరు నమోదు కార్యక్రమానికి ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది, కాబట్టి తెలుగుదేశం పార్టీ శ్రేణులంతా కూడా ఈ ఓట్ల నమోదు కార్యక్రమంలో పాల్గొని ఓట్లు నమోదు చేయాలన్నారు. గతంలో తూర్పు నియోజకవర్గంలో 18 వేలకు పైగా పట్టుభద్రుల ఓటుర్లు ఉన్నారని, వారితో పాటుగా కొత్తగా అర్హులైన వారందరిని కూడా ఓటర్లుగా నమోదు చేయాలని తెలిపారు.



2021వ తేదీ అక్టోబర్ నాటికి కావలసిన విద్యార్హతలు పూర్తి చేసుకున్నవారు మాత్రమే ఓటరు నమోదుకు అర్హులని తెలిపారు. కూటమి ఉమ్మడి అభ్యర్థిగా ఆలపాటి రాజాను ప్రకటించడం జరిగిందని, ఆయన్ను అత్యధిక ఓట్ల మోజార్టీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులు ఓటర్ నమోదును చేయాలన్నారు.





## అమెరికాలో స్పీకర్ అయ్యనపాత్రుడికి
# జీవిత సాఫల్య పురస్కారం

- గ్రేటర్ వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంఘం స్వర్ణోత్సవం

**వాషింగ్టన్,మహానాడు:**
రెండు రోజుల పాటు విజయవంతంగా, అత్యంత ఘనంగా నిర్వహించిన గ్రేటర్ వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంఘం (జీడబ్ల్యుటీసీఎస్) స్వర్ణోత్సవ వేడుకలు చరిత్రలో నిలిచిపోతాయని అధ్యక్షుడు కృష్ణ లాం తెలిపారు. ఈ ఉత్సవంలో అతిరథ, మహారథులైన పలు రంగాల ప్రముఖులు పాల్గొన్నారు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యనపాత్రుడు కి..జీవన సాఫల్య పురస్కారాన్ని సంఘం అధ్యక్షుడు కృష్ణ లాం, మాజీ తానా అధ్యక్షుడు, తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సతీష్ వేమన అందించారు. సన్మాన గ్రహీత అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ వేలాది తెలుగు వారి సమక్షంలో స్వర్ణోత్సవ వేడుకల శుభవేళ పురస్కారానికి ధన్యవాదములు తెలుపుతూ, మనమంతా రాష్ట్ర ప్రగతికి, మాతృభూమి, మాతృభాష పరిరక్షణకై కలిసి ముందుకెళదామని పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమానికి చిన్న, మధ్యతరగతి పరిశ్రమల శాఖ, విభాగం మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సీనియర్ శాసన సభ్యుడు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర హాజరయ్యారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్ఆర్ఐలు ఎల్లప్పుడూ రాష్ట్ర ప్రగతికి కట్టుబడివున్నారని, రాష్ట్ర అభివృద్ధికి పెట్టుబడులు పెట్టటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను మరోసారి ప్రపంచపటంలో నిలిపేందుకు, యువత ఉజ్వల భవితకు సమిష్టి కార్యాచరణతో ముందుకు సాగుదామని తెలిపారు.

సీనియర్ శాసన సభ్యుడు ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ.. తెలుగువారి సత్తా చాటిన అన్న ఎన్టీఆర్ స్ఫూర్తికి మనమంతా వారసులమని.. మరో యాభైఏళ్లు ఈ సంస్థ ప్రస్థానం సాగాలని, రాష్ట్ర ప్రగతికి ప్రవాసులు, యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తానా మాజీ అధ్యక్షులు జయరాం కోమటి, సతీష్ వేమన , గంగాధర్ నాదెళ్ల ప్రసంగిస్తూ మాతృభూమి, మాతృబాష కాపాడుకోవటం మన భాధ్యత అని అన్నారు. సుమారు 4000 మంది హాజరైన ఈ రెండు రోజుల మహోత్సవ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోనుంది.. రెండు నెలలుగా పలు విభాగాలలో , కళ, సాహిత్య, నృత్య, క్రీడా రంగాలలో నిర్వహించిన పోటీలు, యువతకు ప్రోత్సాహం.. విజేతలకు బహుమతులు .. రంగస్థల సామ్రాట్ గుమ్మడి గోపాలకృష్ణ చిన్నారుల పద్య నాటకం, జొన్నవిత్తుల సాహిత్యం, సాయి కాంత ఆరంభ గీతం, రెండు రోజుల పాటు 50 రకాల తెలుగింటి వంటకాలతో అందించిన విందు, స్వర బ్రహ్మ మణిశర్మ సంగీత విభావరి..ఇలా ఎన్నో విశేషాలతో వేలాది మందిని రెండు రోజులూ కట్టి పడేసింది.. పాల్గొన్న సభ్యులకూ, దాతలకు, విజేతలకు, అతిథులకు, పనిచేసిన వారందరికీ అధ్యక్షుడు కృష్ణ లాం హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# దసరాలోపు ఫైనల్ నియామకాలు పూర్తి

- అక్టోబర్ 9న ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు
- త్వరలోనే గ్రూప్ 1 ఫలితాలు
- డీఎస్సీ-2024 ఫలితాల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మహానాడు:**
11062 టీచర్ ఉద్యోగాల భర్తీకి విశేష కృషి చేసిన అధికారులకు నా అభినందనలు. 1:3 ప్రాతిపదికన ఫలితాలు ఫలితాలు విడుదల చేసాం. దసరా లోపు ఫైనల్ నియామకాలు పూర్తి చేస్తాం. అక్టోబర్ 9న ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందిస్తాం.

గత ప్రభుత్వం పదేళ్లలో ఒకే ఒకసారి డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. పదేళ్లలో వాళ్లు చేపట్టిన ఉపాధ్యాయ నియామకాలు కేవలం 7,857 మాత్రమే. విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్న ఆలోచన గత ప్రభుత్వానికి లేదు. మేం అధికారంలోకి రాగానే ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియ మొదలు పెట్టాం. విద్యకు మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది. నిర్వహణ నుంచి నియామకాల వరకు 65 రోజుల్లో 11062 ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తున్నాం. ఇది విద్యపై మా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి. తెలంగాణలో పేదలకు విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్నదే మా ఆకాంక్ష. అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లోనే 30వేల ఉద్యోగాల నియామక పత్రాలు అందించాం.

నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకుని టెట్ నిర్వహణ తర్వాతే డీఎస్సీ నిర్వహించాం. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసాం. త్వరలోనే గ్రూప్ 1 ఫలితాలు ప్రకటించి తెలంగాణ పునర్నిర్మాణంలో వారిని కూడా భాగస్వామ్యం చేస్తాం.మొదటి ఏడాదిలోనే 60వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తున్నాం. టీచర్ ఉద్యోగం కేవలం ఒక ఉద్యోగం కాదు.. అది భావోద్వేగం. గత పదేళ్లలో విద్య నిర్లక్ష్యానికి గురైంది..

మేం వచ్చాక విద్య శాఖకు నిధుల కేటాయింపు పెంచాం. భవిష్యత్ లో మరిన్ని నిధులు కేటాయిస్తాం. గత ప్రభుత్వం స్కూళ్లలో మౌలిక వసతులు కల్పించలేదు.అందుకే మా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తోంది.. 100 నియోజకవర్గాల్లో 20 నుంచి 25ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం.

పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్ మధిరలో ఏర్పాటు చేస్తున్నాం. గత ప్రభుత్వం టీచర్ల పదోన్నతులు, బదిలీలు చేపట్టలేదు. మా ప్రభుత్వం వివాదాలకు తావు లేకుండా బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసింది. కొన్ని రాజకీయ పార్టీల మీడియాలు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులపై మాపై దుష్ప్రచారం చేస్తున్నాయి.

పదేళ్లు ప్రభుత్వంలో ఉన్నవాళ్లు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారు. అందుకే ఈ ఉపద్రవం వచ్చింది.. వాటన్నింటిని పరిష్కరించుకుంటూ మేం ముందుకెళుతున్నాం.విద్యపై పెట్టేది ఖర్చు కాదు.. పెట్టుబడి అని మేం భావిస్తున్నాం.విద్యార్థుల సంఖ్యతో ప్రమేయంలేకుండా ప్రభుత్వ పాఠశాలలు నిర్వహిస్తాం. పేదలకు విద్య అందించడమే మా విధానం..

# 2025 ఫిబ్రవరిలో భూమ్మీదకి సునీత విలియమ్స్!

- అంతరిక్ష కేంద్రానికి విజయవంతంగాచేరుకున్న స్పేస్ ఎక్స్ క్రూ-9

**హైదరాబాద్, మహానాడు:**
కొన్ని నెలలుగా అంతరిక్ష కేంద్రంలో చిక్కుకు పోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్ ను తిరిగి భూమిపైకి తీసుకొచ్చేందుకు నాసా ప్రయత్నాలు సఫలం అవుతున్నాయి. నాసా, స్పేస్ఎక్స్ చేపట్టిన క్రూ-9 మిషన్ ను శనివారం రాత్రి ఫ్లోరిడాలోని కేప్ కెనావెరల్ స్పేస్ ఫోర్స్ స్టేషన్ నుంచి లాంచ్ చేశారు. కొన్ని గంటల తరువాత సోమవారం తెల్లవారుజామున స్పేస్ఎ క్స్ క్రూ-9 విజయవంతంగా అంతరిక్ష కేంద్రానికి చేరుకుంది. ఈ మిషన్ లో నాసా వ్యోమ గామి నిక్ హేగ్, రష్యన్ కాస్మోనాట్ అలెగ్జాండర్ గోర్బునోవ్ వెళ్లారు. అంతరిక్ష కేంద్రానికి చేరుకోగానే వారికి సునీత విలియమ్స్, విల్మోర్ స్వాగతం పలికారు.

స్పేస్ఎక్స్ క్రూ-9 మిషన్ లో ప్రస్తుతం అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న నిక్ హేగ్, అలెగ్జాండర్ గోర్బునోవ్ తో పాటు సునీత, విల్మోర్ వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలలో భూమికి తిరిగి చేరుకునే అవకాశం ఉంది. క్రూ-9 మిషన్‌ను ఈనెల 26నే ప్రయోగించాలని నాసా, స్పేస్ఎక్స్ భావించగా గల్ఫ్ ఆఫ్ మెక్సికో, ఫ్లోరిడా పశ్చిమ తీరంలో ప్రతికూల వాతావ రణ పరిస్థితుల కారణంగా మిషన్ ప్రయోగం వాయిదా పడింది. తిరిగి శనివారం సాయంత్రం క్రూ-9 మిషన్ ను ప్రయోగించారు. ఇదిలాఉంటే.. 2024 జూన్ నెలలో అంతరిక్ష కేంద్రానికి బోయింగ్ స్టార్‌లైనర్ ద్వారా వెళ్లిన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ అందులో తలెత్తిన సాంకేతిక లోపాల కారణంగా అక్కడే చిక్కుకుపోయారు.



అయితే, వారిని తీసుకొచ్చేందుకు నాసా ప్రయత్నాలు ప్రారంభించింది. వ్యోమగాములను స్టార్ లైనర్ పైకి తీసుకురావడం చాలా ప్రమాదకరమని నాసా నిర్ధారించింది. అంతరిక్ష నౌక సెప్టెంబర్ లో భూమికి తిరిగి చేరుకుంది. అంతరిక్ష కేంద్రంలో చిక్కు కున్న సునీత విలియమ్స్, విల్మోర్ ను భూమిపైకి తీసుకొచ్చేందుకు స్పేస్ ఎక్స్ యొక్క క్రూ-9 మిషన్ ను నాసా ప్రయోగించింది.

# పౌష్టికాహారంపై అవగాహన అవసరం

## ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



**సత్తెనపల్లి, మహానాడు:**
పౌష్టికాహారంపై అందరికీ అవగాహన అవసరమని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు.

చిన్నపిల్లలు, స్త్రీలలో పౌష్టికాహారం లోపాన్ని నివారించడానికి సంబంధిత ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని కోరారు. తినే ఆహారంపైన ఆరోగ్యం ఆధార పడి ఉంటుందని, సంపూర్ణ ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో అవసరమన్నారు. పౌష్టికాహారం దీర్ఘకాలిక వ్యాధుల నుండి రక్షిస్తుందని, ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు.

# బుల్డోజర్ పాలన ఆపమని రేవంత్‌కు చెప్పండి

- తెలంగాణలో బుల్డోజర్ రాజ్‌పై లోక్ సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీకి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ లేఖ



**హైదరాబాద్,మహానాడు:**
బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బుల్డోజర్ పాలన సాగుతోందని ఆరోపిస్తున్న మీరు.. మీ పార్టీ పాలిత తెలంగాణలో సాగుతున్న, అదే బుల్డోజర్ పాలనపై దృష్టి పెడితే మంచిదని కాంగ్రెస్ యువనేత రాహుల్‌గాంధీకి బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు హితవు పలికారు. ఆ మేరకు ఆయన రేవంత్‌కు బహిరంగలేఖ రాశారు. లేఖ పూర్తి పాఠం ఇదీ..

తెలంగాణలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగా కాదు, అధికార దుర్వినియోగంతో దుర్మార్గ, దుష్ట పాలన నడుస్తున్నది. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మానవత్వాన్ని, న్యాయాన్ని బుల్డోజర్ కింద తొక్కి అణచివేస్తూ, రాజ్యాంగ విరుద్ధ చర్యలకు పాల్పడుతున్నది.

మూసీ రివర్ ఫ్రంట్ మరియు హైడ్రా ప్రాజెక్టుల విషయంలో నేడు హైకోర్టు చేసిన వ్యాఖ్యలే దీనికి నిదర్శనం.

మీ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న నిరంకుశ పాలనకు బుల్డోజర్ ప్రతీకగా మారింది. అది తెలంగాణలో పౌర హక్కులను నిరంతరం ధిక్కరిస్తోంది. హైడ్రా, మూసి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుల పేరుతో పేద, మధ్య తరగతి కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారు. ఏళ్లుగా అన్ని చట్టపరమైన పత్రాలతో నివసిస్తున్న వారి ఇళ్లను టార్గెట్ చేస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తూ బుల్‌డోజర్ పాలన నడుపుతున్నారు.



బుల్డోజర్ విధానం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ క్రూరత్వానికి ప్రతిరూపంగా మారింది. అడుగడుగునా చట్టాలను తుంగలో తొక్కుతూ, సహజ న్యాయ సూత్రాలను కాలరాస్తూ మీ పార్టీ ముఖ్యమంత్రి పాలన కొనసాగుతుంది.

బుల్డోజర్లు 100 ఏళ్ల క్రితం నుంచి ఇళ్లను, కార్యాలయాలను, రహదారులను మరియు ఇతర నిర్మాణాలను నిర్మించడానికి ఉపయోగించారు. కానీ ఇప్పుడు జాతీయ పార్టీలైన బిజేపీ, కాంగ్రెస్ లు నిర్మాణాలను కూల్చేందుకు ఉపయోగించడం దుర్మార్గం.

ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, మధ్యప్రదేశ్, గుజరాత్, అస్సాం, మహారాష్ట్ర రాష్ట్రాల్లో పేదలు, మధ్య తరగతిపై బీజేపీ బుల్డోజర్లను ఎలా ఉపయోగిం చిందో, కాంగ్రెస్ కూడా తెలంగాణలో అదే విధంగా ఉపయోగిస్తున్నది. ఈ విషయంలో బిజేపీ దారిలోనే కాంగ్రెస్ నడుస్తున్నది.

బుల్డోజర్ కూల్చివేతల మీద సుప్రీం కోర్టు తాజా తీర్పు ఉన్నప్పటికీ, తగిన సర్వేలు నిర్వహించకుండా, సరైన విధానాలను అనుసరించ కుండా, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో పేదల ఇండ్లను బుల్డోజ్ చేస్తూ, వారిని కన్నీరు పెట్టిస్తున్నది. భారత రాజ్యాంగంలో పొందుపరచిన సహజ న్యాయ సూత్రాలను మరియు చట్టాలను గౌరవించే విధంగా మీ ముఖ్యమంత్రికి సలహా ఇవ్వమని, తద్వారా రాష్ట్రంలో ఖూనీ అవుతున్న ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని మిమ్మల్ని ఈ లేఖ ద్వారా కోరుతున్నాను.

జనం గుండె చప్పుడు

# మహానాడు

6

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 01, అక్టోబర్ 2024 ||

## ఆదివారం కూల్చివేతలు ఎందుకు?

◆ హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం!




హైదరాబాద్, మహానాడు: తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన హైడ్రా(హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ)పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు ఆదేశం మేరకు విచారణకు హైడ్రా కమీషనర్ రంగనాథ్ వర్చువల్‌గా హాజరయ్యారు. కోర్టు రంగనాథ్‌కు చీవాట్లు పెట్టింది. హైకోర్టు ఏమన్నదంటే... ఆదివారం రోజు ఎందుకు కూల్చివేతలు చేశారో చెప్పండి. నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేతలు చేస్తున్నారో చెప్పండి. పత్రికలు చెప్పినట్లు వింటున్నారా లేక లా ఫాలో అవుతున్నారా? హైడ్రాకు ఉన్న చట్టబద్ధత ఏంటో చెప్పండి.. మీరు చట్టాన్ని ఉల్లఘించి కూల్చివేతలు చేస్తున్నారు.

ఆదివారం కూల్చివేతలు చేపట్టవద్దని ఇదే హై కోర్టు ఇచ్చిన ఆదేశాలు మీకు తెలియదా? చార్మినార్‌ను కూల్చాలని అక్కడి ఎమ్మార్వో చెబితే మీరు కోల్చేస్తారా? నేనడిగిన ప్రశ్నకు మాత్రమే సమాధానం చెప్పండి.. జంప్ చేయకండి. అమీన్?పూర్ పై మాత్రమే మాట్లాడండి.. కావూరి హిల్స్ గురించి నేను అడగలేదు. అమీన్?పూర్లో భవనాన్ని 48 గంటల్లో కాలి చేయాలని నోటీసులు ఇచ్చి 40 గంటల్లోనే ఎలా కులుస్తారు అని తహశీల్దార్ పై కూడా హైకోర్టు సీరియస్ అయింది.



సత్తెనపల్లి, మహానాడు: నకరికల్లు మండలం కుంకులగుంట గ్రామానికి చెందిన సర్పంచ్ సుంకర మత్తయ్య వైస్సార్సీపీ పార్టీని వీడి సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు కన్నా లక్ష్మి నారాయణ సమక్షంలో అధికార తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పరిశ్రమలకు అవసరమైన స్కిల్స్‌కు సీడ్ యాప్‌తో శిక్షణ

◆ చైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి

విజయవాడ, మహానాడు: పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యం కలిగిన యువతను అందించేలా సీడ్ యాప్ ద్వారా కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ ఉపాధి కల్పన, వ్యవస్థాపన అభివృద్ధి సంస్థ (సీడ్ యాప్) నూతన చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన దీపక్ రెడ్డి గుణపాటి తెలిపారు. డాక్టర్ నందమూరి తారక రామారావు పరిపాలనా భవనం రెండో బ్లాక్ లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఉపాధి కల్పన, వ్యవస్థాపన అభివృద్ధి సంస్థ కార్యాలయం లో చైర్మన్ గా సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కొత్తగా ఎంపిక చేసిన 20 మంది చైర్మన్లతో ముఖ్యమంత్రి మాట్లాడి లక్ష్యాలను నిర్దేశించారన్నారు. ఆ లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలన్నారని, అందుకు అనుగుణంగా పనిచేస్తామన్నారు.

పరిశ్రమలకు అవసరమైన మాన్ పవర్‌ను అందిస్తామని, సెక్టర్ల వారీగా పరిశ్రమల వారితో చర్చిస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపడుతున్న పథకాలకు ఎటువంటి నిధుల కొరత లేకుండా తప్పక కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాకు అప్పగించిన బాధ్యతలను శక్తి వంచన లేకుండా కృషి చేసి అభివృద్ధి చేస్తానన్నారు. తొలుత ఆయనకు కార్యాలయ సిబ్బంది సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంఎల్ సీ బీటీ నాయుడు, సీడ్ యాప్ సీఈవో ఎంకేవీ శ్రీనివాసులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవారి సేవకు టికెట్ రూ.కోటి!

◆ స్వామి వారి సుప్రభాత సేవ నుంచి ఏకాంత సేవ వరకు కనులారా చూసి తరించవచ్చు

తిరుపతి, మహానాడు: కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరుడిని దర్శించుకోవాలనుకునే భక్తులెందరో. అలా వచ్చే భక్తులు శ్రీవారిని కళ్లారా చూడ్డానికి ఎన్నో రకాల ఆర్జిత సేవలు అందుబాటులో ఉన్నాయి. అలాంటి సేవల్లో ఈ ప్రత్యేకమైన సేవ కూడా ఒకటి. ఓ రోజంతా కల్పిస్తోంది ఒక ప్రత్యేకమైన సేవ. అదే శ్రీవారి ఉదయాస్తమానసేవ. ఈ సేవ టికెట్ ధర అక్షరాల రూ.కోటి. ఈ టికెట్ కొనుగోలు చేసిన భక్తులు ఆ రోజును బట్టి సుప్రభాతం, తోమాల, అర్చన, అభిషేకం, అష్టదళ పాదపద్మారాధన, తిరుప్పావడసేవ, కల్యాణోత్సవం, డోలోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను నేరుగా దర్శించవచ్చు. అలా 25 ఏళ్లు, లేదా జీవితాంతం ఏది ముందయితే అందుకు తగ్గట్లుగా ఈ టికెట్‌ను వినియోగించుకోనే అవకాశాన్ని టీటీడీ కల్పించింది. ఈ సేవల్లో భక్తుడితోపాటు ఆరుగురు కుటుంబ సభ్యులను అనుమతిస్తారు.




## కన్న కూతుర్ని పొట్టనపెట్టుకున్నారు

◆ నిందితులపై కఠిన చర్యలు తీసుకోండి

◆ స్పందనలో బాధితురాలి ఫిర్యాదు

గుంటూరు, మహానాడు: తన కూతురు చదువుకుంటున్న సమయంలో బండారు ఆనంద్ అనే ఆటో డ్రైవర్ పరిచయం పెంచుకుని ప్రేమ పేరిట పెళ్లి చేసుకున్నాడని, తన కూతురు నిండు గర్భిణీ అని చూడకుండా కొట్టడంతో కోమాలోకి వెళ్లిపోయి చనిపోయిందని మృతురాలి తల్లి శంకర లీల సోమవారం స్పందనలో అధికారులకు ఫిర్యాదు చేసింది. 2022 జులై నాలుగో తారీఖు కూతురు కనబడట్లేదని మిస్సింగ్ కేసు పెట్టడానికి నల్లపాడు పోలీస్ స్టేషన్ కి వెళ్ళామని, అప్పటి నల్లపాడు పోలీసులు.. మేము పెట్టిన కేసు నీరుగారిచేటందుకు మా మీదే కేసు ఫైల్ చేసి బెదిరింపులకు దిగారని ఆవేదన వ్యక్తం చేసింది.



తన కూతురు చావులో ఐదుగురి హస్తం ఉందని ఇప్పటివరకు ఒక్కరినే మాత్రమే అరెస్టు చేసి కేసుని ముగిస్తున్నారని వెంటనే మిగతా నలుగురు కూడా అరెస్టు చేయాలని బాధిత మహిళ తల్లి కోరింది. ఇప్పటికే గుంటూరు జిల్లా ఐజి కి, ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి అనితను కూడా కలిసి న్యాయం చేయాలని కోరామని నా కూతురికి చావుకి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ఆమె మీడియా ముఖ్యంగా ప్రభుత్వాన్ని కోరింది.







## అమృత హస్తాలు!



మంత్రి లోకేష్‌కు విరాళాలు అందజేసిన ప్రముఖులు

ఉండవల్లి, మహానాడు: వరద బాధితులను ఆదుకునేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను కలిసి పలువురు ప్రముఖులు విరాళాలు అందజేశారు.

విజయవాడకు చెందిన ఇండిపెండెంట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్(ఐసీఎంఏ) ప్రతినిధులు రూ.50 లక్షల విరాళం, అనంతపురానికి చెందిన కేఎమ్ షకీల్ సఫి నేతృత్వంలో ఏపీ వక్ఫ్ ఇన్ స్టిట్యూషన్స్, ముతవల్లీస్ అండ్ మేనేజింగ్ కమిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు రూ.7,86,000 విరాళం, తెనాలి పెదపర్తిపాలెంకు చెందిన అరుణోదయ మహిళా గ్రూప్ ఆధ్వర్యంలో రూ.1,21,000 విరాళం, మచిలీపట్నంకు చెందిన ఎం.ధనలక్ష్మి రూ.లక్ష విరాళం, అనంతపురానికి చెందిన గుండిగ నాగరాజు రూ.10 వేల విరాళం అందజేశారు.

కష్టాల్లో ఉన్న వారికి తమవంతు సాయం అందించిన దాతలకు మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## 'మంగళగిరి' నుంచి స్కిల్ సెన్సస్‌కు శ్రీకారం!

◆ పైలట్ ప్రాజెక్టుగా అమలుకు యంత్రాంగం సర్వసన్నద్ధం

అమరావతి, మహానాడు: దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ లో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న స్కిల్ సెన్సస్ ప్రాజెక్టుకు మంగళగిరి నియోజకవర్గం నుంచి శ్రీకారం చుట్టారు. పైలట్ ప్రాజెక్టుగా మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంతోపాటు తుళ్లూరు మండలంలో స్కిల్ సెన్సస్ చేపట్టనున్నారు. స్కిల్ సెన్సస్ కోసం 100 గ్రామ సచివాలయాల పరిధిలో సెన్సెక్స్ సేకరణకు సంబంధించిన లాగిన్ ఇచ్చారు. మంగళగిరి నియోజకవర్గంలో 1,35,914 గృహాలు, తుళ్లూరు మండలంలో 25,507 గృహాలు కలిపి మొత్తం 1,61,421 కుటుంబాల నుంచి 675 మంది ఎన్యుమరేటర్లు స్కిల్ సెన్సస్ చేపట్టనున్నారు. ఇందుకు అవసరమైన మొబైల్ యాప్ సిద్ధంచేశారు.

ఎన్యుమరేటర్ల శిక్షణ కూడా పూర్తయింది. ఫీల్డ్ టీమ్స్ కు సహాయం చేసేందుకు టెక్నికల్ టీమ్ లను కూడా ఏర్పాటుచేశారు. ఇప్పటికే ఎన్యుమరేటర్లు, కుటుంబాలకు సంబంధించిన మ్యాపింగ్ పూర్తయింది. గ్రామ సచివాలయాలు, స్కిల్ డెవల్ మెంట్ శాఖ, సీడాప్, న్యాక్ విభాగాల సిబ్బంది స్కిల్ సెన్సస్ కార్యక్రమంలో పాలుపంచుకుంటారు. ఈ కార్యక్రమాన్ని స్కిల్ డెవలప్ మెంట్ హెడ్ క్వార్టర్ నుంచి నిరంతరం పర్యవేక్షిస్తారు. పైలట్ ప్రాజెక్టులో ఏమైనా లోపాలు గమనిస్తే సరిదిద్ది రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సస్ ప్రక్రియను ప్రారంభిస్తారు. యువతలో నైపుణ్యాలను గుర్తించి, అవసరమైన నైపుణ్యాభివృద్ధి అందించడం ద్వారా మెరుగైన ఉద్యోగావకాశాలు కల్పించడం స్కిల్ సెన్సస్ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం.






## విజయవంతంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అమెరికా పర్యటన

◆ గ్రేటర్ వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంఘం 50వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి

◆ డల్లాస్ ఎయిర్పోర్ట్‌లో మంత్రికి తెలుగు సంఘాల ఘనస్వాగతం

అమరావతి, మహానాడు: రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అమెరికా పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది. ఆదివారం వరకు వాషింగ్టన్ డీసీ లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన సాయత్రం డల్లాస్‌కు చేరుకున్నారు. డల్లాస్‌కు చేరుకున్న ఆయనకు స్థానిక ప్రవాసాంధ్రులు (తెలుగు సంఘాల ప్రతినిధులు) ఘన స్వాగతం పలికారు.

గ్రేటర్ వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంఘం 50వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, పద్మావతి దంపతులను ఘనంగా సన్మానించారు.



అయ్యన్నపాత్రుడుని లైఫ్ టైం అచీవ్‌మెంట్ పురస్కారంతో సత్కరించారు. ఈ వేదికపై రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అయ్యన్నపాత్రుడు ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎనలేని సేవలు చేశారని, గత నలభై ఏళ్లుగా ఉత్తరాంధ్ర అభివృద్ధిలో అయ్యన్నపాత్రుడు తనదైన పాత్రను పోషించారని చెప్పారు. యుక్త వయస్సులో రాజకీయాలలో రావటమే కాకుండా అతి పిన్నవయస్సులో మంత్రి పదవి పొందిన అయ్యన్నపాత్రుడు ఆ ప్రాంత ప్రజల్లో చెరగని ముద్రవేశారని, కీలకమైన శాఖలకు మంత్రిగా పనిచేసిన ఆయన ఆయా రంగాలలో అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. అయ్యన్న పాత్రుడి సేవలను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కొనియాడారు.

వాషింగ్టన్ పర్యటన ముగించుకుని డల్లాస్ చేరుకున్న మంత్రి శ్రీనివాస్, ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్‌కు తెలుగు సంఘాలు, ఎన్నారై టీడీపీ నేతలు కోమటి జయరాం నేతృత్వంలో డల్లాస్ విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికారు.


మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వాషింగ్టన్, డల్లాస్, అట్లాంటా పర్యటనలకు ఎన్నారై టీడీపీ ముఖ్య నాయకులు కోమటి జయరాం మార్గదర్శనం చేస్తూ పర్యటనలు విజయవంతం అయ్యే విధంగా విశేషమైన కృషి చేస్తున్నారు.

## ఆధునిక దేవాలయం నాగార్జునసాగర్ డ్యాం సందర్శన

- టి.లక్ష్మీనారాయణ

(ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి అధ్యయన వేదిక)

కృష్ణా నదిపై నిర్మించిన బహుళార్థ సాధక ప్రాజెక్టు నాగార్జున సాగర్ తెలుగు ప్రజలకు గర్వకారణం. పదుల వేల కుటుంబాలకు జీవనాధారం. ఈ ప్రాజెక్టుకు 1955 డిసెంబర్ 10న నాటి ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ శంకుస్థాపన చేయగా, 1967 ఆగస్టు 4న ఆనాటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ ప్రాజెక్టు కుడి, ఎడమ ప్రధాన కాలువలకు నీటిని విడుదల చేసి ప్రారంభించారు. నాగార్జునసాగర్ డ్యాం శంకుస్థాపన సందర్భంగా ప్రాజెక్టును ఆధునిక దేవాలయంగా జవహర్ లాల్ నెహ్రూ అభివర్ణించారట. ఆ ఆధునిక దేవాలయాన్ని మా డాక్టరమ్మ ప్రశాంతి కొల్లితో కలిసి నేను సందర్శించాను. చాలా సంతృప్తి చెందాను.



1974లో నేను ఇంటర్మీడియేట్ బైపీసీ చదువుతున్నప్పుడు "బొటానికల్ టూర్"లో భాగంగా నాగార్జునసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టు వద్ద అభివృద్ధి చేసిన "బొటానికల్ గార్డెన్" సందర్శనకు మా బోటనీ లెక్చరర్ వెంకటేశ్వరరెడ్డి తీసుకెళ్ళారు. కమ్యూనిస్టు భావజాలం వైపు నా ఆలోచనలను మళ్ళించిన మా హైస్కూల్ హెడ్ మాస్టర్ ఎం.సి. ఆంజనేయులు తమ్ముడు ఆంజనేయులు(ఇద్దరి పేరు ఒకటే) అప్పుడు నాగార్జునసాగర్ దగ్గర ఇంజనీర్ గా పని చేస్తుండేవారు. ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, మా బృందాన్ని డ్యాంలోని వివిధ ముఖ్యమైన భాగాల్లోకి స్వయంగా వెంటబెట్టుకొని తీసుకెళ్ళి చూపించి, ప్రాజెక్టును గురించి సవివరంగా తెలిపారు. నాకు నీటిపారుదల ప్రాజెక్టుల పట్ల జిజ్ఞాసను ప్రేరేపించిన పర్యటన అది.



నాగార్జునసాగర్ డ్యాంకు దిగువ భాగంలో, జలవిద్యుత్ కేంద్రానికి పక్కన అభివృద్ధి చేసిన ఉద్యానవనం నాడు నాకు అత్యంత ఆహ్లాదాన్ని కలిగించింది. అందులో పెంచిన పలురకాల పూల మొక్కలు, ఇతర వృక్ష జాతుల గురించి మా వృక్షశాస్త్ర అధ్యాపకులు వెంకటేశ్వరరెడ్డి పూసగుచ్చినట్లు చాలా చక్కగా వివరించి విజ్ఞానాన్ని పాదుకొల్పారు. ఆ అనుభూతి నేటికీ పదిలంగా ఉన్నది. నాటి నాగార్జునసాగర్ సందర్శనే జలవనరుల లభ్యత - అభివృద్ధి - వినియోగం - నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం ఆవశ్యతపై అధ్యయనం పట్ల నాలో ఆసక్తిని రేకెత్తించింది. 1975-78 కాలంలో తిరుపతి, ఎస్.వి. ఆర్ట్స్ కాలేజీలో బి.కాం విద్యార్థిగా ఉన్నప్పుడు, "కరవు పీడిత రాయలసీమ ఎడారి నివారణకు కృష్ణా జలాల మళ్లింపే ఏకైక పరిష్కార మార్గం" అన్న ప్రధానమైన డిమాండుతో 1977 నవంబరు 17న "రాయలసీమ సమగ్రాభివృద్ధికి విద్యార్థి - యువజన సదస్సు" పేరుతో దాదాపు వెయ్యి మందితో త్యాగరాయ గాన సభ ఆడిటోరియంలో సదస్సు నిర్వహించడంలో నేను ప్రధాన భూమిక పోషించాను. అంతటి ప్రభావాన్ని నాగార్జునసాగర్ డ్యాం పర్యటన నాపై కలిగించింది. నాటి నుంచి నేటి వరకు జలవనరులు, నీటిపారుదల ప్రాజెక్టుల అంశాలపైన అధ్యయనం నా జీవితంలో అంతర్భాగమైనది.

నాగార్జునసాగర్ డ్యాం సందర్శనకు మూడు, నాలుగు దఫాలు వెళ్ళాను. చారిత్రక ప్రాధాన్యత ఉన్న నాగార్జున కొండపైకి వెళ్ళాను. పలు దఫాలు డ్యాం పైనుంచి రాత్రిపూట బస్సుల్లో ప్రయాణించాను.




నాగార్జునసాగర్ డ్యాం సందర్శనకు వెళ్ళడమంటే నాకు నిజంగానే ఒక ఆధునిక దేవాలయానికి వెళ్ళిన అనుభూతి కలుగుతుంది. అలాంటి అనుభూతే నిన్నటి సందర్శన కలిగించింది. కానీ, కొంత అసంతృప్తి కూడా కలిగింది.

నాగార్జునసాగర్ డ్యాం దిగువ భాగంలోను, డ్యాం ముఖ్యద్వారం ఎదురుగా ఉన్న ఉద్యానవనాల నిర్వహణ, అభివృద్ధి పట్ల ప్రభుత్వం ఏ మాత్రం శ్రద్ధకనబరచకపోగా, నిర్లక్ష్యంతో గాలికి వదిలేసిందన్న భావన కలిగింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం - 2014 మేరకు నాగార్జునసాగర్ డ్యాం నిర్వహణ సాంకేతికంగా తెలంగాణ ప్రభుత్వానిదే కావచ్చు! కానీ, ప్రాజెక్టు తెలుగు జాతి ఉమ్మడి ఆస్తి. దాన్ని అన్ని రకాల అభివృద్ధి చేసి, పరిరక్షించుకోవాల్సిన బాధ్యత రెండు ప్రభుత్వాలపైన ఉన్నది. ఆధునిక దేవాలయంగా, ఉత్తమశ్రేణి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ఆలోచన పూర్తిగా కొరవడింది.

తెలుగు రాష్ట్రాల పాలకులు ఒకసారి పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో కృష్ణా నదిపై నిర్మించిన ఆలమట్టి డ్యాం, తుంగభద్ర నదిపై నిర్మించిన తుంగభద్ర డ్యాం, కావేరీ నదిపై నిర్మించిన కృష్ణరాజసాగర్ డ్యాం వద్ద అభివృద్ధి చేసిన అత్యంత ఆకర్షణీయమైన ఉద్యానవనాలను సందర్శించివస్తే బహుశా జ్ఞానోదయం కలుగుతుందేమోనన్న ఆశ! అంతే!

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 01, అక్టోబర్ 2024 ||

## వాకింగ్ ట్రాక్‌లుగా చెరువు కట్టలు

◆ కమిషనర్ శ్రీనివాసులు



**గుంటూరు, మహానాడు:** నగరపాలక సంస్థ పరిధిలోని చెరువులు, వాకింగ్ ట్రాక్ ల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. సోమవారం కమిషనర్ సమ్మర్ పేట చెరువుని స్థానిక కార్పొరేటర్ బి.స్మిత పద్మజ, అధికారులతో కలిసి పరిశీలించి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని చెరువు కట్టలను ప్రజలకు ఉపయోగపడేలా వాకింగ్ ట్రాక్ లుగా అభివృద్ధి చేస్తామన్నారు. సమ్మర్ పేట చెరువులో కట్ట ఏర్పాటు చేశామని, త్వరలో ఫెన్సింగ్ పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించా మన్నారు.

చెరువు విస్తీర్ణం సమగ్రంగా సర్వే చేసి నివేదిక ఇవ్వాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. నగరంలో చెరువులు ఆక్రమణలు జరగకుండా వార్డ్ సచివాలయాల వారీగా అధికారులు పటిష్ఠ చర్యలు తీసుకోవాలన్నారు. సమ్మర్ పేట చెరువులో డ్రైనేజి నీరు కలుస్తుందన్న స్థానికుల ఫిర్యాదు మేరకు పరిశీలించి, చెరువులో డ్రైనేజి కలవకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యటనలో అసిస్టెంట్ సీటీ ప్లానర్ మురళి, డీఈఈ హనీఫ్, ఎస్ఎస్ సోమశేఖర్, శానిటరీ ఇన్స్పెక్టర్ డేవిడ్, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.



## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**వేమూరు, మహానాడు:** కొల్లూరు మండలం ఎంపీడీవో ఆఫీస్‌లో పౌష్టికాహార మాసోత్సవాల ముగింపు కార్యక్రమంలో వేమూరు శాసన సభ్యుడు నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. గర్భిణులకు శ్రీమంతాలు, చిన్న పిల్లలకు అన్నప్రాసన మహోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా నక్కా ఆనందబాబు మాట్లాడుతూ పిల్లలకి రెండేళ్ళు వచ్చేవరకు పౌష్టికాహారం ఇవ్వకపోతే ఏం జరుగుతుందో చిన్నపిల్లల తల్లులకు వివరించే బాధ్యత సిబ్బంది మీద ఉందన్నారు.

ఐసీడీఎస్ ప్రాజెక్టు ద్వారా చిన్నపిల్లలకు ఏ వయసులో ఏ ఆహారం ఇస్తే వారు ఎదుగుదల బాగుంటుంది అనేది ఈ ప్రాజెక్టు తల్లులు తెలుసుకోవాలి. పౌష్టికాహారం సరిగా అందించలేకపోతే అనేక వైకల్యాలతో పిల్లల పుట్టే ఇబ్బంది ఉంది. అంగవైకల్యం బారిన పడకుండా ఈ రాష్ట్రంలో పిల్లల్ని చూడాలన్నారు. ప్రభుత్వం తరఫున ఎలాంటి సహకారం కావాలన్నా కూడా అందిస్తామని హామీ ఇచ్చారు.

## త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి

◆ ఎమ్మెల్యే గళ్లా మాధవి

**గుంటూరు, మహానాడు:** పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి సోమవారం తన కార్యాలయంలో ప్రజల నుండి పలు సమస్యల పై అర్జీలను స్వీకరించారు. ప్రధానంగా వైసీపీ ప్రభుత్వం హయాంలో వివిధ కారణాలతో తమ పెన్షన్ల ను తొలగించారని, తిరిగి వాటిని పునరుద్ధరించి తమకు ఆదుకోవాలని పలువురు వృదులు కోరారు. అలాగే గుజ్జనగుండ్లలోని మారుతి



నగర్ హరిజన కాలనీలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవటంతో వలన మురుగునీరు రోడ్ల మీద పొంగి పొర్లుతోందని, వీధి దీపాలు కూడా వెలగటం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్ళారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. శ్రీనివాసరావు పేట 4వ లైన్ లో రోడ్లు ధ్వంసం అయ్యాయని, కొత్త రోడ్లు నిర్మించాలని ఎమ్మెల్యేను కోరగా త్వరలోనే క్షేత్రస్థాయి పర్యటించి, సమస్యను పరిష్కరిస్తానన్నారు.



**ప్రాయశ్చిత్త దీక్షలో భాగంగా ఏడో రోజు పాత గుంటూరు శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నజీర్ అహ్మద్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.**

## హిందూ దేవాలయాలపై కోర్టుల జోక్యం తగదు

◆ బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ శర్మ

**అమరావతి,**

తిరుమల లడ్డూ వివాదంలో సుప్రీంకోర్టు వ్యాఖ్యలపై బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ సోమవారం స్పందించారు. ఆయన మాట్లాడుతూ తిరుమల మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మరికొంతమంది కలిసి రాజకీయంగా వేసిన పిటిషన్ పై విచారణ చేపడుతూ సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. పింక్ డైమండ్ విషయంలో కానీ, అన్న ప్రసాదాల విషయంలో కానీ, శ్రీవాణి టికెట్ల విషయాల్లో కానీ భక్తుల మనోభావాలతో గత వైసీపీ ప్రభుత్వం ఆడుకున్నప్పుడు సుప్రీం కోర్టు ఎందుకు కలగజేసుకోలేదని ప్రశ్నించారు.



వైసీపీ నాయకులు ఒక తప్పుడు పిటీషన్ వేయగానే ఎందుకు అంత హడావుడిగా సుప్రీం కోర్టు స్పందించిందని, కింద హైకోర్టులు, స్థానిక కోర్టులో ఉండగా దేశంలో అత్యున్నత న్యాయస్థానం వాళ్ల పిటీషన్ ఎందుకు స్వీకరించిందని ప్రశ్నించారు. ఈవో శ్యామల రావు అందించిన సమాచారం మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు కల్తీ నెయ్యి విషయాన్ని ప్రస్తావించారన్నారు.

# తిరుమల పవిత్రతను కాపాడాలి

◆ కలెక్టరేట్ ఎదుట వీహెచ్‌పీ ధర్నా

**గుంటూరు, మహానాడు:** తిరుమల తిరుపతి ఆలయ పవిత్రతను కాపాడాలని, హిందూ దేవాలయాలను ప్రభుత్వం నుండి విముక్తి కలిగించి హిందూ ధార్మిక సంస్థలకు అప్పగించాలని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ ఎదురుగా సోమవారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ కార్య కర్తలు కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించారు. అఖిల భారత స్థాయి విశ్వహిందూ పరిషత్ పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వ్యక్తులను శిక్షించాలని ధర్నా చేశారు.

ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరసత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చిరుమామిళ్ల గోపికృష్ణ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం ప్రపంచ ఖ్యాతి పొందినదని తిరుపతి వెంకటేశ్వర స్వామి వారు కలియుగ ప్రత్యక్ష దైవం అని, కోట్లాది మంది హిందువుల మనోభావం అని అటువంటి హిందువుల మనోభావాలు దెబ్బ తినే విధంగా తిరుపతి లడ్డు లో వాడే నెయ్యి కల్తీ అయిందన్నారు. ఈ సంఘటన తెలియగానే హిందువులు మానసిక క్షోభ కు గురయ్యారని, అలా హిందువులను మానసిక క్షోభకు గురిచేసిన వారిని ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అలాగే ఈ మధ్య మాజీ టీటీడీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి ఒక డ్రామాకు తెర లేపారని, ఆయన వెంకటేశ్వర స్వామి మహా




భక్తుల్లాగా కోనేరులో ప్రమాణం చేయడాన్ని చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టు ఉందని విమర్శించారు. కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్‌గా ఉన్నప్పుడు కాదా అన్యమత చిహ్నాలు పెట్టడానికి ప్రయత్నించింది... ఆయన కుమార్తె వివాహం కూడా అన్యమత సాంప్రదాయంలో కాదా చేసింది అని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. మా దేవాలయాలను ఎండోమెంట్ అనే చెర నుండి విముక్తి చేసి హిందూ ధార్మిక సంస్థలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు వెంకటప్ప రెడ్డి, జనార్దన్ రెడ్డి, వెంకటేశ్వరరావు, చక్కా హరినాథ్, అనిల్ బెహరా, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే సేవల విస్తరణ, ప్రాజెక్టుల అభివృద్ధికి సహకరించండి

◆ రైల్వే కేంద్ర సహాయ మంత్రి సోమన్నతో ఢిల్లీలో పెమ్మసాని

**గుంటూరు, మహానాడు:**

గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన మౌలిక వసతులు, ప్రాజెక్టుల అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించండి. గుంటూరు, పరిసరాల్లో పెరిగిన జనాభాకు అనుగుణంగా రైల్వే సేవల విస్తరణ జరగాలి. ట్రాఫిక్ రద్దీతో అవస్థల పాలవుతున్న ప్రజల కష్టాలను తీర్చేందుకు తోడ్పాటు అందించండని రైల్వే శాఖ కేంద్ర సహాయ మంత్రి వి. సోమన్నని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కోరారు. ఈ మేరకు ఆయనను ఢిల్లీలో సోమవారం కలిశారు. ఈ సందర్భంగా పెమ్మసాని పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను గురించి రైల్వే సహాయ మంత్రితో చర్చించారు. స్థానిక సమస్యలపై పెమ్మసాని తెలియజేసిన వివరాలను పూర్తిగా తెలుసుకున్న తర్వాత వి. సోమన్న సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**ఫలించిన పెమ్మసాని కృషి**

గుంటూరును నెంబర్ వన్ పార్లమెంట్‌గా తీర్చిదిద్దుతానన్న ఎన్నికల హామీని నెరవేర్చే దిశగా పెమసాని చంద్రశేఖర్ తన ప్రయత్నాలను వేగవంతం చేశారు. పార్లమెంటు పరిధిలోని రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు, శంకర్ విలాస్ వంతెనతో పాటు పలు ఆర్ఓబి, ఆర్ యు బిల ఏర్పాటుకు ఇప్పటికే పెమ్మసాని శ్రీకారం చుట్టారు. అలాగే అమరావతికి పలు ప్రాజెక్టులను, పరిశ్రమలను తీసుకురావడంలోనూ ఆయన తీవ్రంగా కృషి చేస్తున్నారు. అందులో భాగంగానే రూ. 250 కోట్ల విలువైన టెస్టింగ్ ఫెసిలిటీస్‌తో కూడిన టెక్నాలజీ సెంటర్ ను అమరావతికి మంజూరు చేయించడంలో గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్



సఫలీకృతులయ్యారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టిన నేపథ్యంలో పెమ్మసాని ఇప్పటికే పలు ప్రాజెక్టులను తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారు. అందులో భాగంగా అమరావతికి ఈ ఎమ్. ఎస్. ఎమ్. ఈ. టెక్నాలజీ సెంటర్ ను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ సంబంధిత కార్యాలయాలకు, ఉన్నతాధికారులకు కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ఆదేశాలు జారీ చేసింది. డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీని సమన్వయం చేసుకుంటూ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలని సి ఆర్ డి ఏ కమిషనర్ కు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలి ఇచ్చింది. ఈ నేపథ్యంలో అమరావతి సి ఆర్ డి ఏ పరిధిలోని సుమారు 20 ఎకరాలలో త్వరలోనే ఈ టెక్నాలజీ సెంటర్ కు పునాది పడబోతుంది.

# భారతీయ తత్వచింతనతోనే ప్రపంచ సమస్యలు పరిష్కారం

◆ భారతీయ తత్వ బోధనలను పాఠశాల విద్యా ప్రణాళికలో భాగం చేయాలి

◆ భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు

**గుంటూరు, మహానాడు:**

నేటి ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సవాళ్లకు భారతీయ తత్వ చింతనే పరిష్కారమని భారత పూర్వ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు చెప్పారు. ప్రముఖ భారతీయ తత్వవేత్త ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి శత జయంతి సందర్భంగా సోమవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ సచ్చిదానంద మూర్తి సెంటర్ ఫర్ స్టడీస్ ఇన్ ఆఫ్రో-ఏషియన్ ఫిలాసఫీ నిర్వహించిన ప్రత్యేక సదస్సుకు వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కొత్త సచ్చిదానందమూర్తి విగ్రహాన్ని ఆవిష్కరించి పుష్పాంజలి ఘటించారు. ఇప్పటివరకు ముద్రితం కాని ఆచార్య సచ్చిదానందమూర్తి రచనలను " ఆన్ ఎడ్యుకేషన్ & ది ఫిలాసఫీ ఆఫ్ ఎడ్యుకేషన్ " పేరుతో ప్రొఫెసర్ అశోక్ వోహ్రా, కె. రమేష్ సంపాదకత్వంలో తీసుకువచ్చిన పుస్తకాన్ని, ఆయన స్మృతి చిహ్నంగా తీసుకువచ్చిన పోస్టల్ కవర్ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ "ఆధునిక విద్యాభ్యాసంలో తత్వశాస్త్రం ఒక ప్రత్యేక విభాగంగా రూపుదిద్దుకోవడం మనిషి వికాసానికి , సమాజ వికాసానికి ఎంతో మేలు చేసే విషయం. అయితే ఒక ప్రత్యేక భాగానికే పరిమితం కాకుండా బాల్య దశ నుంచే పాఠ్య ప్రణాళికలో మన తత్వ విజ్ఞానాన్ని క్రమబద్ధమైన భాగంగా చేయడం వల్ల దీర్ఘకాలికంగా దేశానికి ఎంతో ప్రయోజనకరం " అని సూచించారు. వివిధ ఉపనిషత్తుల్లో మహర్షులు చేసిన బోధనలను ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు ఉటంకించారు. వృక్షో రక్షిత రక్షితః, వసుదైక కుటుంబకం, మానవసేవే మాధవసేవ, అహింసా పరమో ధర్మః వంటి ఎన్నో తాత్విక బోధనలు ప్రపంచ సమస్యలకు కచ్చితంగా పరిష్కారం చూపిస్తాయి అని స్పష్టం చేశారు. విద్యార్థి దశలోనే సరైన, సానుకూల బీజాలు నాటగలిగినప్పుడే మంచి పౌరులు, తద్వారా మంచి సమాజం ఏర్పడుతుందని చెప్పారు. భారతీయ తత్వ దర్శనమే ఇందుకు సరైన పరిష్కారం అన్నారు. " ప్రపంచం నలుమూలల విస్తరిస్తున్న పెడపోకడలకు భిన్నమైన సమాజంగా మనం ఎదగాలన్నా, ప్రపంచం మనల్ని అనుసరించాలన్నా తిరిగి మనం మన మూలాలకు వెళ్లాలి. మన విద్యా విధానాన్ని సమూలంగా మార్చుకోవాలి. నూతన విద్యా విధానం ఈ దిశగా కృషి చేస్తోంది. " అని పేర్కొన్నారు. "జీవ చైతన్యం, జీవితపు చైతన్యం విషయంలో భారత ఉపఖండం కొన్ని వేల సంవత్సరాలుగా మిగిలిన ప్రపంచం కన్నా ముందు ఉంది. విశ్వ గురువుగా ఆవిర్భవించింది. ప్రపంచం నలుమూలల ఎంతోమందికి చైతన్యపు వెలుగులను చూపించింది.

భారత ఉపఖండంలో ఈ జిజ్ఞాసతోనే ఎందరో రుషులు, మహర్షులు అవతరించారు. వేద వేదాంగాలు, ఉపనిషత్తులు, బ్రహ్మ సూత్రాలు, త్రిపిటికలు అవతరించాయి. తత్వాన్ని బోధపరిచాయి. బోధ పరుస్తూనే ఉన్నాయి. భారతీయ తత్వశాస్త్రంలో అటు లౌకిక, ఇటు అలౌకిక చింతనలు ఎన్నో ఉన్నాయి. ఆధ్యాత్మిక, తార్కిక, శాస్త్ర విజ్ఞాన చింతనలు ఇమిడి ఉన్నాయి. ఇంతటి బహుళ తాత్వికచింతనలు ప్రపంచంలోని మరే దేశంలోనూ ఆవిర్భవించలేదు. తత్వపు వెలుగులను ప్రసరింప చేయడానికి ఈ పుణ్య భూమిలో ఎందరో మహనీయులు తమ జీవితాలను ధారపోశారు. " అని చెప్పారు. 20వ శతాబ్దంలో జిడ్డు కృష్ణమూర్తి , డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తర్వాత భారతీయ తత్వ శాస్త్రాన్ని విశ్వవ్యాప్తం చేసిన గొప్ప జ్ఞాని కొత్త కమిషన్ వైస్ చైర్మన్ గా ఎదగడం తెలుగు వారికి గర్వకారణం అని పేర్కొన్నారు. సచ్చిదానందమూర్తి రచనలు నేటి ఆధునిక జీవన స్థితిగతులకు మార్గదర్శకాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు.




సచ్చిదానందమూర్తి అని అన్నారు. "జ్ఞాన సముపార్జనలో, దాన్ని పదిమందితో పంచుకోవడంలో వారు చూపిన తపన నేటి తరానికి స్ఫూర్తిదాయకం." అని వెంకయ్య నాయుడు చెప్పారు. ఒక సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన సచ్చిదానంద మూర్తి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన స్థాయికి ఎదగడం వెనక ఆయన స్వయంకృషి ఉందన్నారు. సచ్చిదానందమూర్తి భారతీయ తత్వాన్ని అణువణువునా జీర్ణించుకొని ఆచరించి చూపిన ఆధునిక ఋషి అని అన్నారు. "భారతీయ తత్వ దర్శనం లోనే కాకుండా ఇతర దేశాల్లోని తత్వచింతనలను కూడా పూర్తిగా ఆకళింపు చేసుకున్న గొప్ప జ్ఞాన నిధి." అని చెప్పారు.

**"షేర్ అండ్ కేర్ ఈజ్ ద కోర్ ఆఫ్ ఇండియన్ ఫిలాసఫీ.**

◆ సంపదను గాని, విజ్ఞానాన్ని గాని పదిమందితో పంచుకోవాలని భారతీయ సనాతన ధర్మం బోధిస్తోంది. పంచుకుంటే పెరుగుతుంది కానీ తగ్గదు. ఈ సనాతన ధర్మాన్ని అణువణువున నింపుకొని ఆయన ఆచరించి చూపించారు. తన విజ్ఞానాన్ని జీవితమంతా పంచుతూనే ఉన్నారు. తాను పుట్టి పెరిగిన ప్రాంతంలో విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో సచ్చిదానంద మూర్తి పేరిట ప్రొఫెసర్ సచ్చిదానంద మూర్తి సెంటర్ ఫర్ స్టడీస్ ఇన్ ఆఫ్రో-ఏషియన్ ఫిలాసఫీ పేరుతో తత్వ శాస్త్ర కేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. నేటి తరం విద్యార్థులు కొత్త సచ్చిదానంద మూర్తిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.

◆ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.గంగాధర రావు మాట్లాడుతూ పద్మవిభూషణ్ ప్రొఫెసర్ సచ్చిదానంద మూర్తి ప్రపంచ తత్వవేత్తలలో ఒకరుగా నిలుస్తారని పేర్కొన్నారు. తత్వశాస్త్రంలో తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీకగా ఆయన నిలుస్తారని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా సంగం జాగర్లమూడి ప్రాంతానికి చెందిన కొత్త సచ్చిదానందమూర్తి సాధారణ ప్రొఫెసర్ స్థాయి నుంచి యూనివర్సిటీ గ్రాంట్స్ సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన ఆయన తెలుగుజాతి గర్వించేలా ఎదిగారని ఆయన జన్మించి శత వసంతాలైన సందర్భంగా ఆయనను గౌరవించుకోవడం యూనివర్సిటీ బాధ్యతగా పేర్కొన్నారు.

◆ అవని గడ్డ శాసన సభ్యుడు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ ఆదర్శ తత్వవేత్త ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి అని, తత్వశాస్త్రంలో తెలుగు జాతీ కీర్తి ప్రతిష్టాలను ఇనుమడింప చేసిన మహనీయుడని, ఆయన శత జయంతి వేడుకల్లో పాల్గొనడం సంతోషాదాయకమన్నారు. తెలుగు జాతిలో ఎంతోమంది మహనీయులు జన్మించారని, వారి గురించి ఈతరం వారికి తెలియదని, వారి రచనలు నేటి తరానికి పరిచయం చేసేందుకు రెండు రోజులు జాతీయ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్శిటీ ఏర్పడక ముందు నల్లపాడులో ఏర్పాటు చేసిన పీజీ సెంటర్‌కు ఆయన స్పెషల్ ఆఫీసర్ గా పని చేశారని , వారి స్ఫూర్తితోనే పెదనందిపాడు, తాడికొండలలో పీజీ సెంటర్ల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలుగు జాతీ గర్వించదగ్గ వ్యక్తని, ప్రపంచ శాంతి కోసం పరితపించిన వ్యక్తని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆశించిన వ్యక్తని , భారత దేశంలో కులతత్వం పోవాలని ఆశించిన వ్యక్తని, అన్ని మతాలను సమానంగా చూసిన వ్యక్తని, అన్ని మత గ్రంథాలను, అన్ని మతాల సారాంశాన్ని ఆకళింపు చేసుకున్న వ్యక్తన్నారు. తత్వ శాస్త్రమే కాకుండా, విద్యా వ్యాప్తికి కృషి చేసిన మహనీయుడని తెలిపారు.

◆ కార్యక్రమంలో కైకలూరు శాసనసభ్యుడు డాక్టర్ కామినేని శ్రీనివాస్, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ ఎం.త్రిమూర్తిరావు, ప్రొఫెసర్ అశోక్ వోహ్రా, ప్రొఫెసర్ కెఎస్ చలం, రెక్టర్ ప్రొఫెసర్ కె.రత్న షీలామణి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సిహెచ్ స్వరూపారాణి, ప్రొఫెసర్ ఎన్వీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 01, అక్టోబర్ 2024 ||

# చింతలమ్మ తల్లి దేవస్థానం అభివృద్ధికి సహకరించండి

- బ్యాంకు రుణంతో కొనుగోలు చేసిన గేదెలు వరదల్లో గల్లంతయ్యాయి
- స్థలాన్ని కబ్జా చేసి వైసీపీ నేతలు రాత్రికి రాత్రి రహదారి నిర్మించారు
- 37వ రోజు మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్"కు విన్నపాల వెల్లువ
- ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని మంత్రి భరోసా

**అమరావతి, మహానాడు:** విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 37వ రోజు "ప్రజాదర్బార్" కు విన్నపాలు వెల్లువెత్తాయి. ఉండవల్లిలోని నివాసంలో "ప్రజాదర్బార్" కు సోమవారం ఉదయం నుంచే ప్రజలు బారులు తీరారు. మంత్రి నారా లోకేష్ ను స్వయంగా కలిసి తమ సమస్యలు విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి.. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని, బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయా సమస్యలను సంబంధిత శాఖలకు పంపి చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

## మంగళగిరి నియోజకవర్గం నుంచి వచ్చిన విజ్ఞప్తులు

- దుగ్గిరాల మండలం శృంగారపురానికి చెందిన గ్రామస్థులు మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. గ్రామంలోని శ్రీ చింతలమ్మ తల్లి దేవ స్థానం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. చుట్టు పక్కల ప్రాంతాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారని, వర్షాకాలంలో ఆలయ పరిసర ప్రాంతాల్లో నీరు చేరి భక్తులకు అసౌకర్యం కలుగుతోందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దేవస్థానం అభివృద్ధి పనులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.
- తాడేపల్లి మండలం కురగల్లుకు చెందిన రాయుడు రాజు మంత్రి నారా లోకేష్ ను కలిశారు. కురగల్లు గ్రామానికి చెందిన కట్టెపోగు ఎలీషా, ఆయన కుమారుడు కోటేశ్వరరావు వద్ద 83 సెంట్ల పొలాన్ని రూ.62 లక్షలకు కొనుగోలు చేశానని, అయితే, ఆ భూమి నిషేధిత జాబితాలో ఉండటం వల్ల మ్యుటేషన్ నిలిచిపోయిందని వివరిం చారు. ప్రభుత్వానికి దరఖాస్తు చేయగా భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించారన్నారు. అయితే భూమి విక్రయించిన కట్టెపోగు ఎలీషా మరణించడంతో ఆయన కుమారుడు తనకు రిజిస్ట్రేషన్ చేయకుండా అన్యాక్రాంతం చేసేందుకు యత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.
- ఇంజనీరింగ్ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించి ఆదు కోవాలని మంగళగిరి మండలం నూతక్కికి చెందిన పోలారెడ్డి జయభరత్ విజ్ఞప్తి చేశారు.
- విజయవాడకు చెందిన ఉమా చిట్ ఫండ్ అస్తులు విక్రయించి డిపాజిట్ దారులను ఆదుకోవాలని నూతక్కికి చెందిన పి.శ్రీని వాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. సదరు కంపెనీలో తాను లక్షా 35వేలు డిపాజిట్ చేసి మోసపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.
- దివ్యాంగుడైన తమ కుమారుడికి వీల్ చైర్ అందించాలని కుంచనపల్లికి చెందిన లక్ష్మీ తిరుపతమ్మ దంపతులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. దీంతో అప్పటికప్పుడే నూతన వీల్ చైర్ ను అందించారు. మంత్రి నారా లోకేష్ సాయం పట్ల బాలుడి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. నూతన వీల్ చైర్‌లో ఇంటికి తిరిగివెళ్లారు.

## రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు

- ఏలేరు కాలువ ఆధునీకరణ కోసం ఆరేళ్ల క్రితం సేకరించిన తమ 60 సెంట్ల వ్యవసాయ భూమికి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలుకు చెందిన పెండ్యాల అమ్మన్న మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. కాకినాడ ఆర్డీవో కార్యాలయంలో బిల్లు మంజూరు చేశా రని, అయితే ఇంతవరకు తమకు నగదు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబ అవసరాల నిమిత్తం జలవనరుల శాఖ నుంచి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశీలించి నష్టపరిహారం అందేలా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు.
- ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలం ముడివేములకు చెందిన రామినేని సురేష్ బాబు మంత్రి నారా లోకేష్ ను కలిశారు. తాను స్థాపించిన మాతృధరణి ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని కాజేసేందుకు మంగళగిరి నియోజకవర్గం కాజకు చెందిన ఒంటెద్దు వెంకటేశ్వరరావు, కోట మురళీకృష్ణ ప్రయత్నిస్తున్నారని, వారి నుంచి ప్రాణహాని కూడా ఉందని ఫిర్యాదు చేశారు. కంపెనీ తాలూకా వెల్డింగ్ ఎక్స్ రే ఫిలిమ్స్, రిపోర్ట్స్ ను అపహరించి తనకు బిల్లులు రాకుండా భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తగిన న్యాయం చేయడంతో పాటు రక్షణ కల్పిం చాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.
- ఇటీవల సంభవించిన వరదల్లో పెద్దఎత్తున తమ గేదెలు గల్లంత య్యాయని, ఎంత గాలించినా జాడలేవని, నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంకు చెందిన గ్రామస్థులు మంత్రి నారా లోకేష్ ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. బ్యాంకు రుణం తీసుకుని గేదెలను కొనుగోలు చేశామని, వరదల వల్ల జీవనాధారం కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.
- గత వైసీపీ ప్రభుత్వంలో తన స్థలాన్ని కబ్జా చేసి రాత్రికిరాత్రి రోడ్డు నిర్మించారని, పాత రహదారిని పునరుద్ధరించడంతో పాటు తన స్థలాన్ని అన్యాక్రాంతం చేసిన వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని కృష్ణా జిల్లా అవనిగడ్డకు చెందిన యాసం వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన న్యాయం చేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.
- లివర్ క్యాన్సర్‌తో బాధపడుతున్న తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని నంద్యాలకు చెందిన కురవ మద్దిలేటి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.




















జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 01, అక్టోబర్ 2024 ‖



# చంద్రబాబు పాలనలోనే పారిశ్రామిక రంగం పునరుజ్జీవనం

- వైసీపీ పాలనలో అన్ని రంగాలు భ్రష్టుపట్టుకుపోయాయి
- బాబు అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే పారిశ్రామిక రంగంలో కీలక నిర్ణయాలు
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు అనుగుణం పరుగులు
- గత ఐదేళ్ళ రాక్షస పాలనలో వ్యవస్థలు అస్తవ్యస్తం
- రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు బాబు ఎన్నుకున్నది పారిశ్రామిక రంగాన్నే...
- దాదాపు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులతో 7.75 ఉద్యోగాలు లక్ష్యంగానే ఇంధన పాలసీ
- ఐదేళ్ల పాలనలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతోనే సీఎం, మంత్రి నారా లోకేష్ అడుగులు
- టీడీపీ ఎమ్మెల్సీ బీటీ నాయుడు





**మంగళగిరి, మహానాడు:** చంద్రబాబు పాలనలో పారిశ్రామిక రంగం పునరుజ్జీవనం పోసుకుందని తెలుగుదేశం(టీడీపీ) ఎమ్మెల్సీ బీటీ నాయుడు అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే.. "వైసీపీ పాలన అన్ని రంగాలు భ్రష్టుపట్టుకు పోయాయి. జగన్ ను కానీ, వైసీపీ ప్రభుత్వాన్ని కానీ చూస్తే పారిపోయే పరిస్థతికి వచ్చాం. యువత కూడా ఉద్యోగాలు లేక అనేక ఇబ్బందులు పడ్డారు. పారిశ్రామిక రంగం అన్ని రకాలుగా ఇబ్బంది పడే పరిస్థితి చూశాం. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే పారిశ్రామిక రంగానికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

ఈజ్ అఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్ కు అనుగుణం పరుగులు పెట్టిస్తున్నారు. రాక్షస పాలన అనంతరం చంద్రబాబు రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ఎన్నుకున్న రంగం పారిశ్రామిక రంగమే. చంద్రబాబు సీఎం అయిన వెంటనే జాతీయ, అంతర్జాతీయ సంస్థలన్ని పెట్టుబడి పెట్టేందుకు క్యూ కట్టాయి. దాదాపు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులతో 7.75 ఉద్యోగాలు లక్ష్యంగానే ఇంధన పాలసీ సిద్ధం చేశారు. ఈ ఐదేళ్ల పాలనలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతోనే సీఎం నారా చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆలోచన చేస్తున్నారు.

యువత భవిష్యత్ కోసమే నారా లోకేష్ ప్రతిరోజు ఆలోచన చేస్తున్నారు. కర్నూలుకు చెందిన టీజీ భారత్‌కు పరిశ్రమల శాఖ మంత్రిగా నియమించి ప్రొత్సాహించారు. ప్రభుత్వం యువతకు ఎంత ప్రాధాన్యత ఇస్తుందనేది. దీన్ని బట్టే అర్థం అవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం మూడు చోట్ల దాదాపు 172 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు లూలూ సంస్థ సిద్ధం అయింది. ఇంకా చాలా సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. చంద్రబాబు సీఎంగా అయిన మరుక్షణమే ఇలా వరుసగా పెట్టుబడులు రావడం సంతోషకరం.

యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా చంద్రబాబు పని చేస్తున్నారు. అదే గత సీఎం జగన్ జే ట్యాక్స్ వసూళ్లే లక్ష్యంగా పని చేశారే తప్ప యువత గురించి ఆలోచన చేసిన దాఖలాలే లేవు. గత ప్రభుత్వం అన్ని రంగాలను భ్రష్టు పట్టిస్తే.. ప్రజల అశీస్సులతో ఎన్డీఏ కూటమికి సంబంధించిన ఈ ప్రభుత్వం టీడీపీ, జనసేన, బీజేపీ సమన్వయంతో పని చేస్తు యువతకు విద్య, ఉపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు పోతున్నాయని తెలియజేశారు" అని అన్నారు.

అనంతరం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ "దేవాలయాలపై, అర్చకులపై, సిబ్బందిపై దాడులు నిరంతరంగా జరుగుతూ ఉండేవి. అనంతపురంలో రథాన్ని దగ్ధం చేసిన ఘటన అందరికి తెలిసిందే. కూటమి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని గంటల వ్యవధిలోనే నిందితుడిని అదుపులోకి చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది. అది కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి. ఈ 100 రోజుల్లో అర్చకులకు వేతనాల పెంపు, శాంతిభద్రతలు పరిరక్షించే విషయంలో గానీ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

గత ప్రభుత్వ హయాంలో దేవాలయాలకు వెళ్లిన భక్తులు అనేక ఇబ్బందులకు గురయ్యేవారు. చంద్రబాబు అధికారంలోకి భక్తుల సౌకర్యాలు కల్పనే ముఖ్యమని అధికారులకు అదేశాలు ఇస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో కాకినాడలో వైసీపీ కౌన్సిలర్ భర్తే అర్చకునిపై దాడికి పాల్పడారు. అలాగే కర్నూలులోని ప్రముఖ ఆలయా చైర్మన్ అర్చకునిపై దాడి చేశారు. కానీ, కూటమి ప్రభుత్వ హయాంలో అర్చకుని వైపు కన్నెటి చూడాలన్న భయపడే పరిస్థితి. దసరా మహోత్సవాల సందర్భంగా ప్రతి ఆలయం వద్ద అన్ని రకాల వసతుల ఏర్పాట్లు చేసేందుకు చర్యలు చేపట్టింది.

వైసీపీ ప్రభుత్వంలో పని చేసిన అంబటి రాంబాబు, పేర్ని నాని, గుడివాడ అమర్నాథ్‌లు అవాకులు చవాకులు పేలుతున్నారు. వారు హయాంలో చేసిన అసాంఘిక కార్యక్రమాల వల్లే ఈ రోజు మీకు ఈ పరిస్థితి ఏర్పడింది. మార్చుకోకుంటే కనీసం ప్రజా జీవితంలోకి రానివ్వకుండా ప్రజలే మీకు బుద్ధి చెప్తారు." అని అన్నారు.



























# మ్యారేజ్ బ్రోకర్ అవతారమెత్తి.. ఆడపిల్లల జీవితాలతో టీచర్ ఆటలు!

- ప్రజల ప్రాణాలతో నకిలీ డాక్టర్ల చెలగాటం... మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి పేరుతో వైద్యం
- పోటెత్తిన భూ బాధితులు.. న్యాయం చేయాలంటూ విన్నపాలు
- చౌక్కా విడిపించి దళితున్ని అవమానించిన పోలీసులు.. చర్యలకు వినతి
- గ్రీవెన్స్‌లో ఫిర్యాదులు స్వీకరించిన మంత్రి, ఎమ్మెల్సీలు

**మంగళగిరి, మహానాడు:** బడిలో పిల్లలకు పాఠాలు చెప్పాల్సిన టీచర్ మ్యారేజ్ బ్రోకర్‌గా మారి మోసం చేస్తున్నాడని ఎవరైనా ఆడపిల్లలు మ్యారేజ్ కోసం ఆయన దగ్గరకు వెళితే తన కొడుక్కే వారితో పెళ్ళిచేయించి రెండు మూడు నెలలు గడిచాక.. వదిలేస్తూ ఆడపిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారని ఉయ్యూరులో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు శ్రీ కృష్ణపై నెల్లూరు నుండి వచ్చిన ఓ మహిళ మంగళగిరి తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ కు ఫిర్యాదు చేసింది. తన కూతురుకు అన్యాయం చేసిన వారిని కఠినంగా శిక్షించి తమ వద్ద నుండి వారు తీసుకున్న రూ.8 లక్షలను తిరిగి ఇప్పించాలని గ్రీవెన్స్ లో పాల్గొన్న నేతలు మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్సీలు అశోక్ బాబు, బీటీ నాయుడులకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు. అర్జీ స్వీకరించిన నేతలు విచారించి టీచర్ పై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే బాధితుల నుండి అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి అధికారులతో ఫోన్లు మాట్లాడి పరిష్కారానికి కృషి చేశారు.

## మరికొన్ని ఫిర్యాదులు

- కడపజిల్లా సింహాద్రిపురం రావెలకొలను గ్రామానికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు, నేతలకు విన్నవించుకొంటూ.. ఈ నెల 24న తమ మీద వైసీపీ నేతలు దాడి చేయడానికి రాగా వారిపై కేసు పెట్టేందుకు పోలీస్ స్టేషన్ వెళ్లి ఫిర్యాదు చేస్తే.. అక్కడి ఎస్సై మాపైనే బైండోవర్ కేసు పెట్టారని.. ఆ ఎస్సైపై చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదు చేశారు.
- మెడికల్ క్వాలిఫికేషన్ లేకుండా.. ప్రజలను మోసం చేస్తూ.. ఓ సూపర్ స్పెసాలిటీ ఆసుపత్రి పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ట్రీట్ మెంట్ చేస్తున్నారని.. దీనిపై కాకినాడ పోలీసులకు, హెల్త్ డిపార్ట్‌మెంట్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని.. ఇంకా ట్రీట్‌మెంట్ కొనసాగుతూనే ఉందని.. వంకా సత్యనారాయణ, శివ, వంకా సతీష్ , వరలక్ష్మీ, వంక అనితలు ఓ బిల్డింగ్ ను అద్దెకు తీసుకుని మల్టీ స్పెషాలిటీ పేరుతో ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారని కృపా పార్వతి అనే మహిళ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.
- తమ భూమిని తాము రిజిస్ట్రర్ చేయించుకుంటుంటే తమకు వైసీపీ నేతలు అడ్డతగులూ గూండాయిజం చేస్తున్నారని.. ఆ భూమి వారిదని బెదిరిస్తున్నారని.. తమకు వారసత్వంగా వచ్చిన భూమిపై బెదిరింపులకు దిగుతున్నారని భూమి ఎవరిదో విచారించి.. తమను బెదిరిస్తున్న వెంకటరాయుడు, నారాయణ రెడ్డి, కృష్ణారెడ్డిలపై చర్యలు తీసుకోవాలని సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండలం బంగారుచెన్నేపల్లి గ్రామానికి చెందిన ఎం.రామిరెడ్డి విజ్ఞప్తి చేశాడు.
- గత ప్రభుత్వంలో ఉద్దేశపూర్వకంగా ఉద్యోగాలు తొలగించిన చంద్రన్న సంచార చికిత్స 104 MMU's-ANM/MPHA(F)లనుతక్షణమే DPH&FW, APVVP, DME మొదలకు వివిధ విభాగాల ఖాళీలలో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా తిరిగి నియామకాలు చేపట్టి పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.
- కడప జిల్లా సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామ పంచాయతీలోని భాకరపేట గ్రామసర్పంచ్ విజ్ఞప్తి చేస్తూ.. గత ప్రభుత్వం చేపట్టిన రీసర్వే వలన తమ భూములకు 1B అడంగల్ రాకుండా పోయిందని.. తమ భూములకు ఆన్‌లైన్‌లో 1B అడంగల్ వచ్చేట్లు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.
- తూర్పు గోదావరి జిల్లా, గోకవరం మండలం గుమ్మళ్లదొడ్డి గ్రామంలో సుమారు 9 ఎకరాల 25 సెంట్లను తాము పూర్వికుల నుండి అనుభవించు చుండగా అగ్ర కులాలకు చెందిన కొంతమంది భూములను దురుద్దేశంతో కాజేయాలని చూస్తున్నారని.. దానికోసం తమపై దాడులు చేస్తున్నారని.. న్యాయం చేయాలని వేడుకున్నారు. అలాగే గ్రామంలో అక్రమంగా కొండలను బ్లాస్ట్ చేసి దోచేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.
- తనకు రవాల్సిన డబ్బులు అడిగితే తనను చంపేస్తానని మణిప్రసాద్ రెడ్డి బెదిరిస్తున్నాడని.. ఎవరికి చెప్పుకోవాలోతెలియక గ్రీవెన్స్‌కు వచ్చి ఫిర్యాదు చేస్తున్నట్టు కడప జిల్లా ప్రొద్దుటూరు మండలం, గోపవరానికి చెందిన శ్రీకరం నాగరత్నమ్మ నేతల ముందు వాపోయారు.
- కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో గండికోట ముంపు గ్రామాలైన కె.బొమ్మేపల్లే, దొరువు పల్లె గ్రామంలో నివాసంలేని పులివెందుల, ఇతర గ్రామాలకు చెందిన వ్యక్తుల పేర్లతో నష్టపరిహారం పొందెందుకు వైసీపీ నేతలతో అధికారులు కుమ్మక్కై కోర్టును సైతం మోసం చేసేందుకు చూస్తున్నారని అట్టి మోసాలను అరికట్టాలని పలువురు గ్రీవెన్స్ లో అర్జీని ఇచ్చారు.
- కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం టి.చౌదరి వారిపల్లె గ్రామ కాపురస్తుడైన లింగం దిన్నె ఓబుల రెడ్డి విజ్ఞప్తి చేస్తూ.. నంద్యాల జిల్లా బనగానలపల్లె సబ్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తూ.. ప్రస్తుతం వీఆర్ లో ఉన్న పోలు రామిరెడ్డి తన వద్ద డబ్బులు తీసుకుని తిరిగి ఇవ్వమంటే తప్పుడు కేసులు పెట్టి నీ అంతు చూస్తానని బెదిరిస్తున్నాడని అతను వాపోయాడు.
- మొగల్తూరు మండలం, కొత్తూరు గ్రామపంచాయతీ ప్రజలు విజ్ఞప్తిచేస్తూ.. శ్మశాన వాటికకు సర్వేచేసి హద్దులు కల్పించి ఆక్రమణలు తొలగించమంటే.. ఆక్రమణలు తొలగించకుండా.. తమ అర్జీని ముగించారని దీనిపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి ఆక్రమణలు తొలగించాలని గ్రామస్తులు గ్రీవెన్స్ లో అర్జీని అందించారు.
- పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు మండలం గాదెవారిపాలెం గ్రామానికి చెందిన గాదె సూర్య నారాయణ విజ్ఞప్తి చేస్తూ..2019 టీడీపీ ప్రభుత్వంలో గ్రామాభివృద్ధికి కోసం పనులు చేసిన బిల్లులు నేటికి రాకపోవడం తమ కుటుంబంరోడ్డున పడిందని దయ చేసి బిల్లులు ఇప్పించి ఆదుకోవాలని వేడుకున్నారు.
- ప్రకాశం జిల్లా సంతనూతలపాడు నియోజకవర్గం చీమకుర్తి మండలం గాడిపర్తివారిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి మల్లి కార్జున రెడ్డి 2024 సార్వత్రిక ఎన్నికల్లో నిబంధనలు ఉల్లంఘించి వైసీపీకి మద్దతుగా పోలీంగ్ ఏజెంట్‌గా విధులు నిర్వహించారని.. తనపై చర్యలకు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని విచారించి చర్యలు తీసుకోవాలని నారిపెద్ది వెంకట్రావు కోరారు.
- 26 జిల్లాల ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేస్తూ.. సభ్యుల పదవీ కాలం రెండేళ్ళ నుండి అయిదేళ్ళకు పెంచాలని గౌరవ వేతనం ఇవ్వాలని రాష్ట్ర స్థాయిలో బస్ పాసులు కల్పించాలని ప్రతి సభ్యునికి ఐదు సెంట్లు స్థలం కేటాయించాలని.. పలు డిమాండ్లతో వారు అర్జీ అందించారు.
- రాచర్ల మండలం చినగానిపల్లె గ్రామానికి చెందిన సయ్యద్ ఖాసీం గ్రీవెన్స్‌లో నేతల ముందు వాపోతూ వెలుగొండ ముంపు పొలాల్లో తమ పొలం ఉందని.. దాని పరిహారం కొట్టేయడానికి అధికారులు కుట్రపన్ని తన తండ్రి పేరు మార్చి రూ. 22, 13,564 పరిహారం మరొకరికి అందించి తనకు అన్యాయం చేయాశారని.. వారి నుండి పరిహారం ఇప్పించి న్యాయం చేయాలని వేడుకున్నాడు.
- సూళ్లూరు పేట నియోజకవర్గం నాయుడపేట చెందిన దార్ల రాజేంద్ర విజ్ఞప్తి చేస్తూ.. దళిత కులానికి చెందిన తనను నాయుడు పేట మున్సిపాలిటలో 2021 ఎలక్షన్ సమయంలో 24 వార్డులు వైసీపీకి వన్ సైడ్ అవ్వగా 25 వార్డుకు తాను పోటిచేస్తే అక్కడికి వచ్చిన ఎస్సై , సీఐలు తాను పసుపు చొక్కా వేసుకుంటే విడిపించి అవమానించారని .. దళితున్నైన టీడీపీ కార్యకర్త పట్ల చిన్నచూపు చూసిన పోలీసు అధికారులను సస్పెండ్ చేసి బుద్ధి చెప్పాలని నేతలను కోరాడు.
- 28.11.2022న ఇచ్చిన 6,100 పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్ కోర్టు కేసుల వలన ఆగిపోయిందని.. దానిని త్వరగా పరిష్కరించి దేహదారుఢ్య పరీక్షలు, రాత పరీక్ష నిర్వహించి అర్హులకు న్యాయం చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై. రాము నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.
- 135 రోజుల నుండి తమ కుమార్తె కనిపించడం లేదని.. పోలీసులకు ఫిర్యాదు చేస్తే వెళ్లి వెతుక్కోమని బాధ్యాతారహితంగా మాట్లాడుతున్నారని.. తమ బిడ్డ ఆచూకి తెలిపి న్యాయం చేయాలని ప్రకాశం జిల్లా పొదిలి మండలానికి చెందిన డి.నాగేంద్ర నేతల ముందు ఆవేదన వ్యక్తం చేశారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ |మంగళవారం 01, అక్టోబర్ 2024|



# 'దేవర'తో హిస్టరీ క్రియేట్ చేసిన ఎన్టీఆర్

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం 'దేవర'. కొరటాల శివ దర్శకత్వం వహించారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె నిర్మించిన ఈ మూవీ సెప్టెంబర్ 27న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ అయ్యింది. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో బాలీవుడ్ వెర్సటైల్ స్టార్ సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడి పాత్రలో నటించారు. భారీ అంచనాలతో విడుదలైన 'దేవర' చిత్రం బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున విడుదలైన ఈ చిత్రం తొలి రోజున రూ.172 కోట్ల వసూళ్లను సాధించింది. అదే స్పీడుని కొనసాగిస్తోంది. ఈ వారాంతం ముగిసే వరకు అంటే మూడు రోజుల్లోనే రూ.304 కోట్లు గ్రాస్ కలెక్షన్స్‌ను సాధించటం విశేషం. ఇప్పటి వరకు వచ్చిన కలెక్షన్స్ చూస్తుంటే 80 శాతం రికవరీ అయ్యింది. తెలుగు రాష్ట్రాల్లో 'దేవర' మూవీ బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాల్లో రూ.87.69 షేర్ కలెక్షన్స్ సాధించింది. అలాగే హిందీలోనూ చక్కటి వసూళ్లు వస్తున్నాయి. నార్త్ బెల్ట్‌లో దేవర సినిమా కలెక్షన్స్ నెమ్మదిగా పెరుగుతూ వస్తున్నాయి. హ్యూజ్ ఎక్స్‌పెక్టేషన్స్‌తో ప్రారంభమైన ఈ సినిమా అదే జోరుని కొనసాగిస్తోంది.





## 'తండేల్'- 1000 మంది ఆర్టిస్టులతో సాంగ్ షూట్

యువ సామ్రాట్ నాగ చైతన్య మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ తండేల్. చందూ మొండేటి దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో లో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాస్ గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లా డి.మత్స్య లేశం గ్రామంలో జరిగిన నిజ జీవిత సంఘటనల ఆధారంగా రూపొందిస్తున్నారు. నిజమైన సంఘటనలే అయినప్పటికీ, ఇద్దరు ప్రేమికుల మధ్య వారి జీవితాల్లో జరిగిన ఎమోషన్స్, ఇన్సిడెన్స్ చాలా గ్రిప్పింగ్ గా ఫిక్షనల్ స్టోరీ కంటే థ్రిల్లింగ్ గా వుండబోతున్నాయి. శైవ క్షేత్రం దక్షిణ కాశీగా పేరుగాంచిన పురాతన శివాలయం శ్రీకాకుళంలోని శ్రీ ముఖలింగం. ఇక్కడ మహాశివరాత్రి ఉత్సవాల్లో అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. దీని స్ఫూర్తితో, టీమ్ సినిమా కోసం అద్భుతమైన, మునుపెన్నడూ చూడని శివరాత్రి పాటను చిత్రీకరించింది. మ్యాసీవ్ సెట్స్, హై ప్రొడక్షన్ వాల్యూస్ తో అద్భుతమైన శివరాత్రి సాంగ్ ని గ్రాండ్ గా స్కేల్ లో షూట్ చేశారు. దేవి శ్రీ ప్రసాద్ ఒక టైమ్‌లెస్ క్లాసిక్ సాంగ్ ని కంపోజ్ చేసారు, శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేసిన ఈ సాంగ్ లో నాగ చైతన్య, సాయి పల్లవి, వేలాది మంది డ్యాన్సర్‌లతో కలిసి అద్భుతంగా అలరించారు. ఈ శివరాత్రి పాట ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్ లతో నాగ చైతన్య కెరీర్‌లో మోస్ట్ స్పెషల్ సాంగ్స్‌లో ఒకటిగా వుండబోతోంది.




## 'జీబ్రా' మా కెరీర్‌లో మైల్‌స్టోన్ మూవీ అవుతుంది: హీరో సత్యదేవ్

ట్యాలెంటెడ్ హీరో సత్య దేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ మోస్ట్ ఎవైటెడ్ మల్టీ-స్టారర్ 'జీబ్రా'. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్లపై ఎస్.ఎన్. రెడ్డి, ఎస్. పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. ఇటివలే రిలీజ్ చేసిన మోషన్ పోస్టర్ మంచి రెస్పాన్స్ వచ్చింది. నేచురల్ స్టార్ నాని ఈ సినిమా టీజర్‌ను లాంచ్ చేశారు. టీజర్ జీబ్రా ప్రపంచంలోకి ఒక గ్లింప్స్ అందిస్తుంది. టీజర్ లో బ్లాక్ హార్స్ గా సత్య దేవ్ ఒక ఎమ్.ఎన్‌సిలో పనిచేసే వ్యక్తిగా పరిచమయ్యారు. వైట్ హార్స్ గా ధనంజయ ఫెరోషియస్ క్యారెక్టర్ లో కనిపించారు. సునీల్ ని బ్యాడ్ గాయ్ గా చూపించారు. సత్యరాజ్ వెరీ మ్యాడ్ మ్యాన్. వైఫైపాస్‌వర్డ్ చివరి ఎపిసోడ్ నవ్వులని పంచింది. హీరో సత్యదేవ్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. డైరెక్టర్ ఈశ్వర్ కార్తిక్ ఈ కథని జంగిల్, రాబిట్, లయన్ ఇలా క్యారెక్టర్స్ తో చెప్పడం మొదలుపెట్టాడు. జింగిల్ బుక్ తీస్తున్నాడమో నా వాయిస్ కోసం వచ్చాడని అనుకున్నా. తర్వాత అసలు కథ చెప్పాడు. స్టోరీ అదిరిపోయింది. ఇంత అద్భుతమైన స్క్రిప్ట్ ఇచ్చిన ఈశ్వర్ కి థాంక్ యూ. తను చాలా క్లాగా రిటీ స్క్రిప్ట్ రాసుకున్నాడు. ఇందులో చాలా కొత్త క్యారెక్టర్ తో రాబోతున్నాను. చాలా హ్యూజ్ కాస్టింగ్ వున్న సినిమా ఇది. ట్రూ నేషనల్ ఫిల్మ్ ఇది. అన్ని పరిశ్రమల్లో అర్టిస్టులు, టెక్నిషియన్స్ పని ఇందులో పని చేశారు. ఇంత హ్యూజ్ సినిమా తీసిన నిర్మాతలకు థాంక్ యూ. ధన నేను ఒకటే బ్యాక్ డ్రాప్ నుంచి వచ్చాం. మా కెరీర్ గ్రాఫ్ ఒకటే. తనతో వర్క్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ధన, నా కెరీర్ లో ఇది మైల్ స్టోన్ ఫిల్మ్. డబ్బు అంటే ఇష్టం వున్న ప్రతి వ్యక్తికి ఈ సినిమా నచ్చుతుంది. డబ్బు మీద చేసిన సినిమా ఇది. వైట్, బ్లాక్ మనీతో పాటు చాలా ఎలిమెంట్స్ మిమ్మల్ని అలరిస్తాయి. సత్యరాజ్ గారు చాలా పెక్యులర్ రోల్ చేస్తున్నారు. ఈ సినిమాలో పని చేసిన అందరికీ పేరుపేరునా థాంక్స్. మనోజ్ అన్న నాకు ఎప్పుడూ సపోర్ట్ గా వుంటారు. మనోజ్ అన్న సో ట్రూ పర్సన్. థాంక్ యూ మనోజ్ అన్న. జీబ్రా మిమ్మల్ని అలరిస్తుంది. అందరికీ థాంక్ యూ' అన్నారు.



## 'కన్నప్ప' ఫస్ట్ లుక్

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి ఒక అప్‌డేట్ వస్తూనే ఉందన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఇప్పటి వరకు కన్నప్ప నుంచి రకరకాల పాత్రలు, వాటిని పోషించిన ఆర్టిస్టుల పోస్టర్లతో సందడి చేశారు. ఇక ఇప్పుడు ఈ చిత్రంలో నటించిన బ్రహ్మానందం, సప్తగిరి క్యారెక్టర్లను రివీల్ చేశారు. బ్రహ్మానందం ఈ చిత్రంలో పిలక పాత్రను, సప్తగిరి గిలక పాత్రను పోషించారు. 'చేపకు ఈత, పులికి వేట, కోకిలకి పాట.. నేర్పిన గుగ్గురువులు.. అడవికే పాఠాలు చెప్పడానికి వస్తే..' అంటూ ఈ గురువులిద్దరి పాత్రలను అందరికీ పరిచయం చేశారు. చూస్తుంటే వీరిద్దరి కామెడీ కన్నప్ప చిత్రానికి స్పెషల్ అట్రాక్షన్ కానున్నట్టుగా కనిపిస్తోంది.

ఇప్పటి వరకు శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా, అక్షయ్ కుమార్, తిన్నడు ఉపయోగించే గుర్రం టిక్కి, మారెమ్మ పాత్రకు సంబంధించిన నటి ఐశ్వర్య లుక్‌ను రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. డిసెంబర్‌లో ఈ సినిమా పాన్ ఇండియా వైడ్‌గా విడుదల కానుంది.



## ఆసక్తికర కథా కథనాలతో "కలి" ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది

**- దర్శకుడు శివ శేషు**

యంగ్ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటిస్తున్న సినిమా "కలి". ఈ చిత్రాన్ని ప్రముఖ కథా రచయిత కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో "రుద్ర క్రియేషన్స్" సంస్థ నిర్మిస్తోంది. శివ శేషు దర్శకత్వం వహిస్తున్నారు. లీలా గౌతమ్ వర్మ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబర్ 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా చిత్ర విశేషాలను తన ఇంటర్వ్యూలో తెలిపారు దర్శకుడు శివ శేషు. చిన్నప్పటి నుంచి సాహిత్యం చదవడం, రచనలు చేయడం అలవాటు. స్క్రిప్ట్ బాగా రాస్తాను. దర్శకుడు కావాలన్నది నా కోరిక. కొంతకాలం బిజినెస్ చేశాను కానీ తిరిగి నేను ఇష్టపడే చిత్ర పరిశ్రమకే వచ్చాను. కొన్ని సినిమాలకు ఘోస్ట్ రైటర్ గా పనిచేశాను. ఆ తర్వాత భాగమతి దర్శకుడు అశోక్ దగ్గర, సప్తగిరి ఎక్స్ ప్రెస్ చిత్ర దర్శకుడు అరుణ్ పవార్ దగ్గర పనిచేశాను. లాక్ డౌన్ టైమ్ లో కలి పేరుతో స్క్రిప్ట్ రెడీ చేశాను. ప్రిన్స్ కు చెబితే చాలా బాగుంది చేద్దామని అన్నారు. రుద్ర క్రియేషన్స్ బ్యానర్ పై గౌతమ్ వర్మ ప్రొడ్యూస్ చేసేందుకు ముందుకొచ్చారు. అలా మా కలి మూవీ మొదలైంది. అయితే ప్రారంభంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నాం. జగపతి బాబుని ఓ క్యారెక్టర్ కు అనుకున్నాం. అయితే మూవీ ప్రొడక్షన్ కు జగపతి బాబు కాస్టింగ్ సెట్ కాలేదు. దాంతో నరేష్ అగస్త్య కు ఈ కాన్సెప్ట్ చెప్పాను. ఆయనకు బాగా నచ్చి మూవీలో నటించారు. కలి కథ సిద్ధమయ్యాక ఏడాదిన్నర ప్రీ ప్రొడక్షన్, కాస్టింగ్ కు టైమ్ పట్టింది. ఈ సినిమా ఒక లొకేషన్ లో జరుగుతుంది. ఫిలింసిటీలో సెట్ వేశాం. మా సినిమా పనిచేసిన కాస్ట్ అండ్ క్రూ టీమ్ అంతా యంగ్ బ్యాచ్. స్పష్టమైన ఆలోచనలతో వర్క్ చేశాం కాబట్టి ఎక్కడా ఇబ్బంది రాలేదు. హ్యాపీగా టీమ్ వర్క్ తో మూవీ కంప్లీట్ చేశాం. కె.రాఘవేంద్ర రెడ్డి గారు సమర్పకులుగా వ్యవహరిస్తూ మాకు మంచి సపోర్ట్ ఇచ్చారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదు అనే అంశాన్ని మా మూవీలో చెబుతున్నాం. ఇద్దరు పాత్రల మధ్య కథ సాగినా స్క్రిప్ట్, డైలాగ్స్ చాలా గ్రిప్పింగ్ గా ఉంటాయి కాబట్టి సినిమా అంతా ఆసక్తికరంగా సాగుతుంది.



## 'శ్వాగ్' ట్రైలర్ రిలీజ్

కంటెంట్ కింగ్ శ్రీవిష్ణు, ట్యాలెంటెడ్ డైరెక్టర్ హసిత్ గోలి 'రాజ రాజ చోర' బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత యూనిక్ ఎంటర్‌టైనర్ 'శ్వాగ్' తో అలరించడానికి రెడీ అయ్యారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మరో 4 రోజుల్లో సినిమా విడుదలకు సిద్ధమవుతుండగా, మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. 1551 నుంచి మగవాడి ప్రయాణం అంటూ ట్రైలర్ ప్రారంభమవుతుంది. స్వాగనిక రాజవంశంలో ప్రతి రాజు మగ వారసుడిని కలిగి ఉండాలని కోరుకుంటాడు. అయితే, 1970ల నుండి ఈ వంశానికి చెందిన యయాతి సాదాసీదా జీవితాన్ని గడుపుతాడు. అతనికి కుమార్తెలు మాత్రమే వుంటారు. మరొక యుగానికి చెందిన భవభూతి, సింగ తన వారసుడిని తెలుసుకుంటాడు. రాజవంశం నిధిని అప్పగించడం అతని బాధ్యత. అయితే, వింజమర రాణి దిన్ని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తుంది. విభిన్న టైమ్‌లైన్‌లలో సెట్ చేయబడిన కథ, జెండర్ గేమ్స్ ని ట్రైలర్ చాలా ఆసక్తికరంగా ప్రజెంట్ చేసింది. దర్శకుడు హసిత్ గోలి ఈ ట్రైలర్ ద్వారా ప్లాట్‌ను క్లారిటీ, ఇన్ సైట్‌తో అందించారు. శ్రీవిష్ణు 4 డిఫరెంట్ గెటప్‌లలో అద్భుతమైన నటన కనబరిచారు. భిన్నమైన బాడీ లాంగ్వేజ్, డిక్షన్, గెటప్ లతో అలరించారు. భవభూతి పాత్ర ఎక్స్ ట్రార్డినరీ గా వుంది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144